


నేటి దినపత్రిక **సూర్య**
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

మంగళవారం | 23 సెప్టెంబరు 2025 | పేజీలు 8


# మచ్చలేని మంచి మనిషి



**తూర్పు నాయుడుపాలెంలో ఘనంగా స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు వర్ధంతిలో మంత్రి డాక్టర్ స్వామి**

**నిజాయితీకి నిలువుటద్దం ఆంజనేయులు: మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య**

**భారీగా హాజరైన నాయకులు, కార్యకర్తలు**



టంగుటూరు, మేజర్‌న్యూస్ : అభివృద్ధికి మారుపేరు దివంగత ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలో సోమవారం జరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి దివంగత దామచర్ల ఆంజనేయులు వర్ధంతిలో ఆయన పాల్గొని దామచర్ల ఆంజనేయులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామచర్ల ఆంజనేయులు తన రాజకీయ జీవితంలో ప్రకాశం జిల్లాలోనూ, కొండేపి నియోజకవర్గంలోనూ ఎన్నో అభివృద్ధి పనులు చేసి అభివృద్ధికి మారుపేరుగా ఆంజనేయులు నిలిచారని తెలిపారు. అసలు సిసలైన రాజకీయ వేత్తగా, ప్రజాసేవ పరమార్ధంగా ఆంజనేయులు తన రాజకీయ జీవితాని ప్రజల సంక్షేమం కోసం పనిచేసేరని కొనియాడారు. ఆంజనేయులు తనలాంటి యువ నాయకులకు ఆదర్శంగా నిలిచిపోయారని తెలిపారు. ఆంజనేయులు దయ వలనే తాను ఈ స్థాయికి ఎదిగానని తెలిపారు. కొండేపి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మౌలిక వసతులు ఏర్పాటు చేసిన వ్యక్తి ఆంజనేయలను తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఆంజనేయులు అంటే ఎంతో మక్కువ అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య **మిగతా 8లో**



చీమకుర్తి శ్రీహరిహర క్షేత్రంలో శ్రీ దేవీ శరన్నవరాత్రులు సోమవారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మిపద్మావతి దంపతులు విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శ్రీ బాలా త్రిపుర సుందరిదేవిగా అమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. 8 లో...



# తాత ఆశయాలను కొనసాగిస్తాం

**ఒంగోలులో స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు 18వ వర్ధంతి వేడుకలు**

**ఘన నివాళు లర్పించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: తాత అశయాలను కొనసాగిస్తామని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. సోమవారం స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు 18వ వర్ధంతి వేడుకలు ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. నగరంలోని బాపూజీ కాంప్లెక్స్ వద్ద ఉన్న ఆంజనేయులు విగ్రహానికి కార్యాలయంలో ఎన్టీఆర్, ఆంజనేయులు విగ్రహారాలకి పూల దండలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ **మిగతా 6లో**



# తాగునీటి ఇబ్బందులు రానివ్వొద్దు

**నీటి సరఫరాలో అవకతవకలకు పాల్పడితే చర్యలు**

**చెరువుల్లో పూడికతీతపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో త్రాగునీటి కోసం ప్రజలెవరూ ఇబ్బంది పడరాదన్నదే తన తొలి ప్రాధాన్యమని కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణతో కలిసి జిల్లాలో తాగునీటి సరఫరా, భూగర్భ నీటిమట్టం, నీటి వనరులను పెంచేందుకు చేపట్టాల్సిన కట్టడాలపై ఆర్డబ్ల్యూఎస్, భూగర్భ జల వనరులు, డ్వామా, పంచాయతీ, జిల్లా పరిషత్, ఇరిగేషన్, విద్యుత్ శాఖల ఉన్నతాధికారులతో **మిగతా 6లో**



# అభివృద్ధిలో బాపట్ల టాప్3లో ఉండాలి

**ఈ-ఆఫీసు ద్వారానే అన్ని ఫైల్స్ పంపాలని ఆదేశాలు**

**భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బందుల్లేకుండా చూడాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్**

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధిలో బాపట్ల జిల్లా టాప్ 3లో ఉండేలా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం రేపల్లె రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ యన్. రామలక్ష్మి, డిఎస్‌పి ఏ.శ్రీనివాస్‌రావు తో కలసి నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లోను, డివిజన్, మండల స్థాయి లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం **మిగతా 6లో**



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ఆనందబాబు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహా య నిధి నుండి భట్టిప్రోలు మండలానికి చెందిన 11 మంది అనారోగ్యంతో ప్రైవేటు వైద్యశాలలలో చికిత్సలు చేయించుకున్నారు. చికిత్సల కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపం లో భట్టిప్రోలు గ్రామంకు చెందినషేక్ అమీర్ కు రూ 31,883లు కంభం వరప్రసాద్‌కు రూ 23,000 లు పురం సునీత కు రూ 20,000 లు చీకటి శైలజకు రూ 20,000లు, ఐలవరం గ్రామానికి చెందిన చిలుకోటి కోటేశ్వరమ్మ కు రూ 20,100 లు,దివి సూర్యావతి కి రూ 20,000 లు గుత్తవారిపాలెం గ్రామంకు చెందిన జంపని వెంక టేష్ కు రూ 1,00,000 లు,సూరేపల్లి గ్రామ వాసి బొర్రా ఝాన్సీలక్ష్మి కి రూ 52,000 లు,జీలుగు వారిపాలెం గ్రామంకు చెందిన గాలి మోహనబాబు కు రూ 37,878 లు, పల్లెకోన గ్రామంకు చెందిన శనగపల్లి బాలమురళి కృష్ణ కు రూ 21, 341లు, గోరిగపూడి గ్రామం కు చెందిన గుర్రం జయలక్ష్మికి రూ 18,000 లు, రాచూరు గ్రామంకు చెందిన చిలకా విమలమ్మ కు 20,000లు, మొత్తం రూ3,84,202లు మం జూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొ త్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపంలో ఎమ్మెల్యే ఆనందబాబు సోమ వారం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా,పల్లికోన మాజీ సర్పంచ్ రాయన ప్రసాదరావు,కంభం సుధీర్, డోగుపర్తి వెంకట గోపాలరావు, రవి పాల్గొన్నారు.



## బెల్లంవారిపాలెంలో ఉచిత వైద్య శిబిరం

నగరం, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిధిలోని బెల్లంవారిపాలెంలో సేవా పక్షోత్సవాల్లో భాగంగా ధూళిపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం గ్రామంలో ఏర్పాటుచేసిన ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న పలువురు మాట్లాడు తూ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాలను నిర్మిస్తారన్నారు. అస ంక్రమిత వ్యాధుల నిర్ధారణ కోసం మహిళలకు స్క్రీనింగ్, రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ధూళిపూడి పిహెచ్‌సీ వైద్యాధికారి రెబ్బా జాన్‌ప్రసాద్, జివి పసుపేంద్రకుమార్, సర్పంచ్ పరిశా శివరాంబాబు, బీజేపీ మండల కన్వీనర్ అంకెం శివనాగేశ్వరరావు, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీలు దోహదం: సూపర్‌వైజర్

చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలు ఎంత గానో ఉపయోగపడతాయని చుండూరు సెక్టార్ సూపర్వైజర్ శకుంతల అన్నారు. సోమవారం యడ్లపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషక మాసోత్సవాలలో సందర్భంగా ఈసిసి ఈడే కార్యక్రమాలను అంగ న్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ శకుంతల మాట్లాడుతూ పోషణ మాసోత్సవాలలో భాగంగా పిల్లలను, తల్లుల ను సమావేశపరచి వారి పిల్లల యొక్క విద్య పౌష్టికాహార ప్రదర్శనలు, పిల్లల ఎత్తులు బరువులు చూపించడం జరిగిందన్నారు. పౌష్టికాహారం లోపంతో ఉన్న పిల్లల వివరాలను వారి తల్లిదండ్రులకు వివరించారు. పిల్లలు ఎదుగు దల వారి యొక్క పర్యవేక్షణ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆటలు అంకెలతో కూడిన అభినయ గేయాలను పిల్లలతో చెప్పించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించారు. కేంద్రంలో బొమ్మలు ప్రదర్శన చార్టుల ద్వారా విద్య బోధన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మహాలక్ష్మి, హెల్పర్ అప్సర,తల్లులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన సాయి బాబా ఆరాధనోత్సవాలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామములో వేంచేసి యున్న శ్రీ శిరిడి సాయిబాబా వారి దేవాలయంలో 107వ ఆరాధన ఉత్సవాలు లో భాగంగా మొదటి రోజు సోమవారం శ్రీ షిరిడి సాయిబాబా వారి ఉత్సవ విగ్రహానికి బూర్లె రామప్రసాద్ రూ 14,000 లు విలువజేసే వెండి కిరీటాన్ని ఆలయానికి అందించగా,నీలి యతీంద్ర కుమార్..రేవతి దంపతులు (డెన్మార్క్)శ్రీ దత్తాత్రేయ స్వామివారి పంచలోహ ఉత్సవ విగ్రహమునకు రూ 25000 ల విలువ చేయు రజిత కిరీటము ఆలయమునకు అందించారు. ఉత్సవములలో భాగంగా ఏకాదశి రుద్రాభిషేకం,సహస్రనామార్చన నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనను పంచుమర్తి వెంకట పద్మావతి శ్రీనివాసరావు దంపతులు చేయగా,ఆలయ పతాక ఆవిష్కరణ బూ ర్ల చంద్రశేఖర్..హరిత దంపతులచే నిర్వహించడం జరిగింది. అభిషేకం పూజలో బూర్లె నాగేంద్ర రూపేష్ కుమార్..హేమ పద్మ,మద్దుల యజ్ఞ నారాయణ.. పద్మజ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను దేవస్థానం అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు, కార్యదర్శి మెంట సాంబశివరావు, కోశాధికారి బూర్లె కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీ కొన్ని పాటి వెంకటేశ్వరరావు,బట్టు రమేష్ బాబు, చన్నగిరి రాంబాబు,జవ్వాది వెంకటేశ్వరరావు,వేల్పూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వ అందిస్తున్న సేవలను ప్రజలందరూ సద్విని యోగం చేసుకో వాలని అమృతలూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ నాంచారమ్మన్నారు. సోమవారం యడవూరు అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవాలలో భాగంగా ఈసీసీ ఈడే కార్యక్రమాలను అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ నాంచారమ్మ మాట్లాడుతూ ఈసీసీ ఈడే కార్యక్రమంలో భాగంగా కేంద్రంలోని పిల్లల యొక్క విద్యా విధానంపై పరిశీలన చేశామన్నారు. అదేవిధంగా పిల్లలు ఎత్తులు బరువులు తీసి ఏ వయసులో ఎంత బరువు ఉండాలో తల్లులకు వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సీతామహాలక్ష్మి,వైద్య సిబ్బంది తులసి, ఆశా కార్యకర్తలు,తల్లులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దసరా ఉత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు అంకు రార్పణ సందర్భంగా తాడిపర్తి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులచే కలశ స్థాపన,మండపా రాధన,అఖండ జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. దేవాలయంలో వాసవి అమ్మవారు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి గా,శ్రీ పార్వతి అమ్మవారు శ్రీ పార్వతి దేవిగా భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారి పూజ లో తాడిపర్తి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు, కొత్తమాసు సోమశేఖర వెంకట రామ కోటేశ్వర రావు, ధనలక్ష్మి,బొలిశెట్టి వెంకటేశ్వర రావు, శివ పార్వతి,కపిలవాయి శ్రీనివాసరావు, ఝాన్సీ రాణి,మద్దుల చంద్ర కిషోర్, నలిని,కోట మురళీ కృష్ణ, నాగ జయలలిత దంపతులతో పాటు విస్సంశెట్టి మోహనకృష్ణ,భట్టిప్రోలు ఆర్యవైశ్య సంఘం,భట్టిప్రోలు..అద్దేపల్లి శ్రీ వాసవి ఆర్యవై శ్య యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు. లక్కీ డీప్ ప్రైజ్ ను బూర్ల కిరణ్ కుమార్, చీమకుర్తి వెంకట సుబ్బారావులు స్పాన్సర్ చేశారు. బతుకమ్మ పూజలను మాటూరి వెంకట నాగ స్వరూప రాణి, మాటూరు గృహ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమా లను దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయి బాబా మరియు కమిటీ సభ్యులు,మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## ఆరోగ్యకరమైన మహిళలతోనే మెరుగైన సమాజం





రేపల్లె, మేజర్‌న్యూస్: ఆరోగ్యకరమైన మహిళలతోనే మెరుగైన సమాజం సాధ్యమని మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నా రు. ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమమని అనగాని ప్రారంభించి మాట్లాడుతూ ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆమె కుటుంబంతో పాటు సమాజం మొత్తం ఆరోగ్యవంతంగా ముందుకు సాగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకొని మెడికల్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన మెగా రక్తదాన శిబి రాన్ని ప్రారంభించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతికి నిరతరం కృషి చేస్తుందని తెలి పారు. రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్ర సాద్ నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. . ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ ముమ్మలనేని రమేష్, ఏ.వేణు,టిడిపి పట్టణ అధ్యక్షులు రామకృష్ణ బిజెపి పట్టణ అధ్యక్షులు వాకా ప్రసాద్ ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ పృథ్వి గణేష్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మత్తి భాస్కర్ రావు, జమీర్, మాజీ కౌన్సిలర్ గుర్రం మురహరిరావు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: తహసీల్దార్

కొల్లూరు, మేజర్‌న్యూస్: కృష్ణానది వరద ఉధృతి ఎక్కువగా ఉంది కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ వెంకటేశ్వర్లు,ఎస్ఐ జానకి అమర వర్ధన్ తెలి పారు. సోమవారం పోతార్లంక శివారులో రావిలంక గ్రామ ంలోని ప్రజలను కలిసి కృష్ణానది వరద ఉధృతి పెరు గుతు ందని గ్రామస్తులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరా వాస కేంద్రానికి తరలి రావాలని కోరారు. వరద ఉధృతి ఎక్కువగా ఉంటే ప్రజలను తరలించడానికి బోట్లను సిద్ధం చేశామన్నారు. ప్రజలకు పలు సూచనలు అందిం చా రు. వారి వెంట రెవెన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మున్సిపల్ పరిధిలోని 8వ సచివాల యంలో పాత రేషన్ కార్డులకు బదులు కొత్తగా డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం సోమ వారం జరిగింది. 15 ,16 వార్డులలో మొత్తం 541 కార్డుల మం జూరు గాక ఆ కార్డులను స్థానిక నాయకులు సచి వాలయ సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో చుండూరి మురళి సుధాకర్ రావు, అంకం నాగరాజు, ఎర్ర కుల రామాంజనేయులు, సచివాలయం సెక్రటరీ మౌనిక, వీఆర్వో విజయ ,శివాజీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## వాసవి అమ్మవారికి జలాభిషేకం

అద్దంకి, మేజర్‌న్యూస్: శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దసరా శరన్న వరాత్రులు సందర్భంగా 108 మంది మహిళలచే గుండిగా నది నుండి కలసమును తీసుకుని దేవస్థానం వద్దకు మేళ తాళాలతో, శరభలతో ఊరేగింపుగా రావటం జరిగింది. అనంతరం ఆ జలాలతో వాసవి అమ్మవారికి అభిషేకం నిర్వ హించారు. సాయంత్రం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం జరిగింది. పాలకమండలి అధ్యక్షులు కూరపాటి రామకోటే శ్వరరావు, కార్య నిర్వహణ అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అరవపల్లి హనుమంతరావు, ఉపాధ్యక్షులు గార్లపాటి శ్రీనివాసరావు, చుండూరి మురళి సుధాకర్ రావు, మరియు సభ్యులు పర్యవేక్షించారు.

# ప్రజల ఫిర్యాదులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి: ఎస్పీ

## జిల్లా పోలీసు 'మీకోసం'కు 116 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా ఫిర్యాదులకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 'మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలుసుకొని, చట్టపరంగా త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. బాధితులు చెబుతున్న ప్రతి ఒక్క సమస్యలను వివరాలతో సహా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు పంపించి త్వరగా పరిష్కరిస్తామన్నారు. బాధితులు చెబుతున్న మాటలలో వాస్తవికతను దృష్టిలో పెట్టుకుని సమస్యలను పరిష్కరించడంలో వేగం పెంచాలని అధికారులకు ఆదేశించారు. బాధితులు మన వద్దకు వచ్చి ఫిర్యాదు చేస్తే ఆసమస్యను మనం పరిష్కరిస్తే వాళ్ళకు కలిగే అనందం చెప్పలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్సీ,ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, ఒంగోలు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండురంగారావు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, దర్శి సీఐ రామారావు, కనిగిరి సీఐ ఖాజావలి, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వాసవి అమ్మవారి బంగారు కిరీటం, ఆభరణాల ఊరేగింపు, కలశస్థాపన





వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు విజయదశమి పండుగ సందర్భంగా ప్రారంభించిన దేవి శరన్నవరాత్రులలో భాగంగా సోమవారం శ్రీ కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం అధ్యక్షులు పత్తి ముత్తు కుమరన్ ఇంటి వద్ద నుండి అమ్మవారి బంగారు కిరీటము, ఆభరణములు మేళ తాళాలతో ఊరేగింపుగా వచ్చి దేవస్థానంలో అందజేయడం జరిగింది. తదుపరి అమ్మవారి కలిసే స్థాపన, జ్యోతి ప్రజ్వలన, కుంకుమార్చన విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రత్తి ముత్తుకుమరన్ ధర్మపత్ని పేరంటల అమ్మడు, కార్యదర్శి శీరాం గోవర్ధనరావు, ఉపాధ్యక్షులు పొన్నూరి రమేష్ కుమార్, వైశ్య సంఘం కార్యదర్శి చుండూరి శ్రీనివాసరావు, కోశాధికారి బాపనపల్లి రూపేశ్వరరావు, గట్టా రమేష్, వాసవీ మహిళా సంఘం అధ్యక్షురాలు చుండూరి గాయత్రి, కార్యదర్శి అమరా సునీత, కోశాధికారి పి.వంశీ ప్రియ, విరూపాక్ష యువజన సంఘం ప్రెసిడెంట్ ప్రత్తి పార్ధసారథి, కోశాధికారి గొల్లపూడి వినోద్, సలహా సంఘం ప్రతినిధి గొల్లపూడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రులు ప్రారంభం



దొనకొండ, మేజర్ న్యూస్: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని ఆనంద ఆశ్రమంలో దేవి శరన్నవ రాత్రులు సోమవారం ఘనంగా ప్రారంభించారు. నవరాత్రుల తొమ్మిది రోజులు అమ్మవారు తొమ్మిది అవతారాలలో భక్తులకు దర్శనం ఇస్తారు. మొదటి రోజు బాలత్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి ఆధ్వర్యంలో పూజారి మణిబాబు శర్మ అమ్మవారికి పంచామృతా భిషేకాలు అష్టోత్తర శతనామావళి ధూప దీప నైవేద్యాలు కుంకుమార్చన మొదలగు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు పెద్దన్నపాలెం గ్రామానికి చెందిన దగ్గుల మంగిరెడ్డి దంపతులు అల్పాహారం ఏర్పాటు చేశారు.

## చింతలపాలెంలో రోగులకు పరీక్షలు

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని చింతలపాలెం గ్రామంలో విషజ్వరాలు వ్యాపించడం వలన ప్రజలు తీవ్ర అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సూచనల మేరకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో డా.ఫణి రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, 4వ వార్డ్ అధ్యక్షులు మూలే శ్రీనివాసులు రెడ్డి, ప్రసాద్ రెడ్డి, రమణారెడ్డి, బ్రహ్మారెడ్డి, గోడి ప్రభాకర్, తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, మాజీ కోఆప్షన్ సభ్యులు షరీఫ్, పెన్నా కొండలు, నాగ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి





టంగుటూరు, మేజర్‌న్యూస్: తూర్పు నాయుడుపాలెం గ్రామం సమీపములో జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు తెలిపిన ప్రకారం మండలంలోని పుల్లారెడ్డిపాలెం గ్రామానికి చెందిన బొడ్డు వెంకటేశ్వర్లు, టంగుటూరు పంచాయతీ పరిధిలోని వెంకటాయపాలెం గ్రామానికి చెందిన చొప్పర శ్రీను ఇరువురు కలిసి ద్విచక్ర వాహనంపై టంగుటూరు వైపు నుండి ఒంగోలు వైపునకు వెళుతూ ఉండగా తూర్పు నాయుడుపాలెం గ్రామంలోని ప్లై ఓవర్ దిగే క్రమంలో వారి వెనక నుండి లారీ అతి వేగంగా గుద్దటం వలన ఇరువురికి తీవ్ర రక్త గాయాలైనట్టు తెలిపారు. సమాచారం అందుకున్న సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, తాను సంఘటన స్థలానికి వెళ్లి గాయపడిన వారిని వైద్య చికిత్స నిమిత్తం అంబులెన్స్ ద్వారా ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. వైద్యశాలలో చికిత్స పొందుతూ బొడ్డు వెంకటేశ్వర్లు, చొప్పర శ్రీను రోడ్డు ప్రమాదంలో తగిలిన తీవ్ర గాయాల వలన ఇరువురు మృతి చెందినట్లు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు.

## మీకోసంకు మూడు అర్జీలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల రెవిన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమానికి వివిధ వర్గాల ప్రజల నుండి మూడు అర్జీలు దాఖలు అయినట్టు సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్.ఎల్. నారాయణరెడ్డి తెలిపారు. రెండు పట్టాదారు పాస్ పుస్తకాలకు, ఒకటి సర్వే కొలతలకు అర్జీలు వచ్చినట్టు తాహ సిల్దార్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డిఎస్‌వి. ప్రసాద్, ఎంఈఓ డి.వెంకారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ జెఈ మధుసూదన్‌రావు, వెలుగు ఎపిఎం టి.బాబు రావు, హౌసింగ్ మండల ఏఈ ఎన్.మణి ప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టర్ నాగలక్ష్మి, మండల వ్యవసాయ అధికారిని పి.పావని, ఐసిడిఎస్. సూపర్వైజర్ సావిత్రి, ఎన్ఆర్ఈజీఎస్. మండల ఏపీవో వాసంతి పాల్గొన్నారు.



## తాగునీటి సమస్యను పరిష్కరించాలి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన సంతనూతలపాడు గ్రామంలో తాగునీటి సమస్యను అధికారులు, ప్రజా ప్రతినిధులు, సత్వరమే పరిశీలించాలని సిపిఎం.జిల్లా నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. దీనిపై సంతనూతలపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సిపిఎం పార్టీ నేతలు బిల్ కలెక్టర్ బాబురావుకు వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ కేంద్రమైన సంతనూతలపాడులో పదివేలకు పైగా జనాభా ఉండగా ప్రస్తుతం వారానికి మించి తాగు నీటిని విడుదల చేస్తున్నారని వెంకటేశ్వర్లు ఆరోపించారు. సంతనూతలపాడు కేంద్రంలో రెండు చెరువులు ఒక సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఉండి కూడా తాగునీటి సమస్య ఏర్పడడం మరింత దారుణం అన్నారు. సాగర్ నీటిని చెరువులకు తగుమేరకు నింపకపోవడం హేయమైన చర్యని సిపిఎం నేత వెంకటేశ్వర ఆరోపించారు. ప్రస్తుతం విడుదలవుతున్న నీరు కలుషితంగా ఉంటున్నట్టు వెంకటేశ్వర్లు వాపోయారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బంకా సుబ్బారావు సిపిఎం మండల నాయకులు, ఎం.సుబ్రమణ్యం, కోదాటి కోటేశ్వరరావు, తేళ్ళ ప్రభుదాసు, వి.సంపత్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపిడిఓ బాధ్యతలు స్వీకరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వి.ప్రతాప్ రెడ్డి సోమవారం భాద్యతలు స్వీకరించారు.గుంటూరుజిల్లా కొల్లిపర మండల అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పనిచేస్తూ పదోన్నతిపై మండల ఎంపిడిఒగా నియమించడంతో ఇప్పటివరకు ఉన్న ఎంపిడిఒగా ఉన్న బ్రహ్మయ్య నుండి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపిడిఒగా భాద్యతలు చేపట్టిన ప్రతాప్‌రెడ్డిని ఇంచార్జి ఎంపిడిఒ బ్రహ్మయ్య, పలువురు అధికారులు,మండల పరిషత్ సిబ్బంది అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మండలంలో గ్రామాల అభివృద్ధికి ప్రజాసమస్యల పరిష్కారానికి అదేవిధంగా ప్రభుత్వ పథకాల అమలుకు కృషిచేస్తానని విధుల పట్ల బాధ్యతగా పనిచేస్తానని ఎంపిడిఓ ప్రతాప్ రెడ్డి తెలిపారు.

## జివో 1793ను రద్దు చేయాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: గిరి బలిజ అనే పేరుతో ఇతర కులాన్ని చేర్చే జిఓ నెంబర్ 1793 ను రద్దు చేయాలని నియోజకవర్గ కాపు సంఘం నాయకులు డాక్టర్ ఆర్.రామయ్య నాయడు ఆధ్వర్యంలో తహశీల్దార్ ఏవి రవి శంకర్‌కు సోమవారం కాపుసంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. రాయలసీమ జిల్లాలో బలిజలకు మాత్రమే కాపు కార్పొరేషన్ లోన్స్ ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్‌లో అన్ని జిల్లాలలో కాపు భవనాలు నిర్మించాలని, కాపు, ఒంటరి, తెలగ కులాలను బీసి జాబితాలో చేర్చాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. కనిగిరి కాపుసంఘం నాయకులు రిటైర్డ్ ఏఎస్ఐ నారాయణ, నామ పుల్లయ్య, కదిరి ప్రసాద్, కంఠ వెంకటేశ్వర్లు, కొట్టె నాగ ప్రసాద్, ఎన్.నరసయ్య, ముత్యాల ప్రతాప్, నీలిశెట్టి అంజి, చమిడిశెట్టి రాజా, నాగేశ్వరరావు, పసుపులేటి అరుణోధర్‌లు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# స్మార్ట్ రేషన్ కార్డులతో బహుళ ప్రయోజనాలు: మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: స్మార్ట్ రేషన్ కార్డులతో బహుళ ప్రయోజనాలు కలుగుతాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం మధ్యాహ్నం కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులతో రేషన్ పంపిణీలో పారదర్శకత ఏర్పడుతుందన్నారు. సరుకులు సులభతరంగా అందుకోవచ్చని, ప్రభుత్వ పథకాలకు గుర్తింపు కార్డుగా



వినియోగించుకోవచ్చని అన్నారు. మంత్రి డిబివి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ రాజముద్రతోనే స్మార్టు రేషన్ కార్డు ముద్రించడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన నేతల ఫోటోలు ఉన్న రేషన్ కార్డు, నేటి ప్రభుత్వం ముద్రించిన ప్రభుత్వ రాజముద్ర ఉన్నకార్డులను కార్డుదారులకు చూపారు. తహసిల్దార్ శ్రీ చరణ్ మాట్లాడుతూ కార్డులోని వివరాల్లో ఏదేని పొరపాట్లు జరిగినట్లు గుర్తించినట్లయితే అక్టోబరు నెలాఖరు లోపు సరిచేసుకోవచ్చన్నారు. మండలంలో మొత్తం 25,550 స్మార్టు కార్డులు ఆయా రేషన్ డీలర్ల ద్వారా పంపిణీ చేస్తున్నామన్నారు. ఆర్ ఐ. రామారావు (శంకర్), వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



## వల్లూరమ్మ తల్లికి దామచర్ల సత్య ప్రత్యేక పూజలు

టంగుటూరు మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లూరమ్మ తల్లికి దసరా శరన్నవరాత్రుల సందర్భంగా తొలి రోజున శ్రీ వల్లూరమ్మ తల్లికి ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దామ చర్ల సత్యకు దేవాలయ కార్యనిర్వాహణాధికారి రమేష్ బాబు దామచర్ల సత్యకు దేవాలయ సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. అనంతరం దామచర్ల సత్య కు శాలువా కప్పి, వల్లూరమ్మ తల్లి చిత్రపటాన్ని బహు కరి ంచి సన్మా నించి తీర్థప్రసాదములు అందజేశారు. కార్య క్రమ ంలో దేవాలయ ప్రధాన అర్చకులు నాగేశ్వరరావు, పలు వురు అర్చకులు, దేవాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన మంత్రి సోదరుడు

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె ఆర్డీవో కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి విచ్చేసిన బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ని కలిసి రేపల్లె నియోజకవర్గంలోని పలు అంశాలపై టిడిపి సీనియర్ నాయకులు మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ చర్చించారు. జిల్లా కలెక్టర్‌కు మొక్క ను అందజేసి ఆయనకు స్వాగతం పలికారు.



## లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి: కలెక్టర్

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ప్రకాశం బ్యారేజ్ నుండి వరద నీటిని దిగువ ప్రాంతానికి బ్యారేజ్ అధికారులు విడుదల చేసిన నేపథ్యంలో కృష్ణ నది పర్యవాహక లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం భట్టిప్రోలు మండలంలోని ఓలేరు శివారు పల్లిపాలెం నుండి కృష్ణానది కరకట్ట ప్రాంతంలో మండల స్థాయి అధికారులతో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009వ సంవత్సరంలో కరకట్టకు గండి పడిన ప్రాంతంలో సిమెంటు,ఇసుక బస్తాలను వేసి కట్టుదిట్టం చేయాలన్నారు.లంకప్రాంతాల రైతులు విద్యుత్ మోటర్లను భద్రపరుచుకోవాలని ఆయన తెలిపారు.పాడి పశువులను మెరక ప్రాంతాలకు తరలించాలని సూచి చారు.వరద సమయాలలో లంక గ్రామ ప్రజల సహా యార్థం పునరవసకేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని తెలి పారు.పర్యటనలో రేపల్లె ఆర్డీఓ ఎన్.రామలక్ష్మి,భట్టిప్రోలు తహసిల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎస్ఐ శివయ్య,భట్టిప్రోలు పిఎసిఎస్ చైర్ పర్సన్ పరుచూరు రమేష్,మండల అధికా రులు,వీఆర్వోలు,పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి ఆనంతో కలిసి దారపనేని, బైరెడ్డి పూజలు

పామూరు, మేజర్‌న్యూస్: దసరా నవరాత్రుల శు భారంభం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై వెలసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని సోమవారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి కనిగిరి మాజీ ఎఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి దర్శించుకున్నారు. అమ్మవారు బాలత్రిపురసుందరీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దారపనేని బైరెడ్డి మాట్లాడుతూ దసరా నవరాత్రులు చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని మహిషాసురుని సంహరించి దుర్గాదేవి సాధించిన జయమే విజయదశమి పండుగ అన్నారు. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు తొమ్మిది రోజుల పాటు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయదశమి జరుపుకుంటారన్నారు. మొదటి మూడు



రోజులు పార్వతి దేవికి తర్వాత మూడు రోజులు లక్ష్మి దేవికి చివరి మూడు రోజులు సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు జరుగుతాయి అన్నారు. పదవ రోజున పార్వేట ఉత్సవంతో దసరా మహోత్సవం వైభవంగా నిర్వహి స్తారు అని వివరించారు. నియోజకవర్గంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరికీ దసరా నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు.

## భైరవకోనలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో విజయదశమి పండుగ సందర్భంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా త్రిముఖదుర్గ అమ్మవారు స్వామివార్లకు పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించారు.అనంతరం త్రిముఖదుర్గ అమ్మవారిని బాలాత్రిపురసుందరీదేవిగా అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి సమక్షంలో అర్చకులు కె.వెంకట నరసయ్య, పి.రామ్మూర్తి అధ్వర్యంలో అర్చకుల బృందం మహాగణపతి వివిధ హోమపూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమం లో ఇఓ వంశీకృష్ణారెడ్డి, ఉభయదాతలు ప్రత్యేక పూజలు చేసి అనంతరం నైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ దేవస్థానం నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు అధ్వర్యంలో భైరవకోనలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా అమ్మవారిని రోజుకొక అలంకరణ చేసి హోమాలు, పూజలు నిర్వహిస్తామని భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నివసతులు కల్పించినట్లు ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు.

## కళారత్న అవార్డు అందుకున్న వడ్లమాని

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విశ్వబ్రాహ్మణుల సంక్షేమ సంఘం ప్రముఖులకు ఇచ్చే కళారత్న అవార్డును మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తుడు, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు వడ్లమాని నారాయణాచారి అందుకున్నారు. సోమవారం కొనకనమిట్ల మండలం పెదారికట్లలో విశ్వబ్రాహ్మణుల సంఘం జిల్లాఅధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి అధ్వర్యంలో జరిగిన సమావేశంలో విశ్వకర్మ కళారత్న అవార్డుకు ఎంపికైన నారాయణాచారికి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ చేతులమీదుగా అందజేసి అనంతరం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాటకరంగంలో పౌరాణిక పాత్రలు పోషించి ప్రజలను మెప్పించే విధంగా రాణిం చిన నారాయణాచారి కళారత్న అవార్డు అందుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సన్మాన



గ్రహీత వడ్లమాని నారాయణా చారి,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ, జిల్లా అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి, ప్రధానకార్యదర్శి సీతారామా ంజనేయులు, కోశాధికారి రాచర్ల శేఖర్,విశ్వనాధ ఆచారి, మాల్యాద్రి, పి.రం గారావు, యన్.శ్రీనివాసులు, రాములు, నారాయణ, లక్ష్మయ్య, పలువురు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరిగా పార్వతీదేవి




పిట్టలవానిపాలెం, మేజర్ న్యూస్: శ్రీ బాలా త్రిపుర సుందరిగా పార్వతీదేవి విశేష పూజలందుకున్నారని దండి భట్ల వెంకటసుబ్బయ్య తెలియ జేశారు. మండలంలోని చందోలు గ్రామంలో గల లిం గోద్భవ స్వామి వారి దేవస్థా నంలో, శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవార్లకు దసరా పండుగ పురస్కరించుకొని దేవీ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పార్వతీదేవి అమ్మవా రికి బాల త్రిపుర సుందరి అలంకారంతో ఆలయ అర్చకు లు విశేష పూజలు నిర్వహించారని భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మవారిని దర్శనం చేసుకొని తీర్థప్రసా దాలు స్వీకరించారని ఆలయ నిర్వహణ అధికారి దండి భట్ల వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

## రియాజ్‌ను కలసిన సాధిక్



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరం నందు జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్‌ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ సాధిక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి డైరెక్టర్ పదవి రావడానికి సహకరించినందుకు రియాజ్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేరూరి రమేష్, షేక్ కాశింవలి సోను, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.



## జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు లాభం

- ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

చీరాల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం నూతనం గా ప్రజా ప్రయోజనాల కోసం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా సామాన్య ప్రజల జీవన విధానంలో సానుకూల మార్పులు చోటు చేసుకుంటున్నాయని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన చీరాలలో పర్యటించి పలు నిత్యావసర సరుకుల మార్ట్‌లు, ఎలక్ట్రికల్ షాపులను సందర్శించారు. వినియోగదారులతో మాట్లాడి తగ్గిన జీఎస్టీ రేట్ల ప్రభావం ఎలా ఉందో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల నిత్యవసర వస్తువులు సహా పలు ఉత్పత్తులు తక్కువ ధరల్లో ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయి. దీని వలన మధ్యతరగతి, పేద కుటుంబాలు ఆర్థికంగా కొంత ఊరట పొందుతున్నాయి అని తెలిపారు.







# చదువుకు దూరం కాకూడదనే విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**అద్దంకి పరిధిలో ఇప్పటికే 3000 సైకిళ్ల పంపిణీ**

**ప్రయాణ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు చెప్పాలి**

**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

అద్దంకి మేజర్‌న్యూస్: విద్యార్థులు దూరా భారంతోనో లేక రవాణా సౌకర్యాలు లేకపోవడం తోనే చదువుకు దూరం కాకూడదనే అద్దంకి నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. సహచర మంత్రి డీబీవీ స్వామితో కలిపి అద్దంకిలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయడంతో పాటు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ముందుగా శ్రీ ప్రకాశం, గొరకాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 400మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఇరువురు మంత్రులు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ బస్సుల కోసం నిరీక్షించడం, తల్లిదండ్రులు స్కూళ్ల వద్దకు వచ్చి వదిలి వెళ్లడం వంటి ఇబ్బందులు ఇకపై ఉండవు అన్నారు. సైకిల్ తొక్కితే ఆరోగ్యానికి కూడా మంచిది అన్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు సుమారు 10,000 మందికి సైకిళ్లను ఉచితంగా అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. అన్ని పనులూ ప్రభుత్వాలు చేయలేవని స్పష్టం చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ సీఎస్ఆర్ నిధులు, స్వచ్ఛంధ సంస్థలు, స్నేహితులు, దాతల సహాయంతో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రూ. 4. 50కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఇప్పటి వరకు 15భవనాలను నిర్మించినట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా నెడ్‌క్యాప్ సహకారంతో సుమారు వెయ్యి కోట్ల విలువయిన 2000 సైకిళ్లను విద్యార్థులకు అందజేస్తున్నామన్నారు. విద్యార్థులకు సైకిళ్లు, వికలాంగులకు ట్రైస్కూటర్ల పంపిణీతో వారంతా సంతోషంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా పిల్లల్ని సైకిళ్లపై స్కూళ్లకు పంపించే విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు చెప్పాలన్నారు. జాతీయ రహదారుల్లో ప్రయాణం చేసేప్పుడు జాగ్రత్తగా ఉండాలని ట్రాఫిక్ సమయంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించాలన్నారు. ప్రమాదాలు జరగకూడదని, ఎటువంటి ప్రాణనష్టం జరగకూడదని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

# మోడీ పాలనలో ప్రజలంతా ఆనందం

**ఒంగోలులో బిజేపి శ్రేణులు సంబరాలు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: మోడీ పాలనలో ప్రజలంతా ఆనందంగా ఉన్నారని భారతీయ జనతా పార్టీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీల తగ్గింపుపై బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు, వ్యాపారులు మోడీ నిర్ణయంపై ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం ఒంగోలులో బిజెపి శ్రేణులు బాణా సంచా పేల్చి అన్ని షాపులకి వెళ్లి వ్యాపారస్తులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి ఒంగోలు అసెంబ్లీ ఇన్చార్జ్ యోగయ్య యాదవ్ మాట్లాడుతూ ఈ రోజు నుండి అమల్లోకి వచ్చిన వస్తు సేవల పన్ను 2, జీఎస్టీ 2 వలన అనేక వస్తువులు దాదాపు 395 రకాల వస్తువులు రేట్లను భారీ ఎత్తున తగ్గించడం వల్ల మధ్యతరగతి ప్రజలు వ్యాపారస్తులు చాలా ఆనందంగా ఉన్నారన్నారు. మోడీ ఏ నిర్ణయం తీసుకున్నాగానీ అది ఒక సంచలనమని, దాంట్లో భాగంగానే ఈ తగ్గింపు ప్రధాని నరేంద్ర మోడీ ఎల్లవేళలా పేద బడుగు బలహీన వర్గాల ప్రజల వైపు నుండే ఆలోచిస్తారని అందువల్లే ఈ దేశంలో ఉన్నటువంటి 140 కోట్ల మంది ప్రజలు మోడీ అంటే అమితంగా ఇష్టపడతారన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ తెచ్చిన ఈ జిఎస్టి వలన ప్రభుత్వ ఖజానాకు దాదాపు రెండు లక్షల 50వేల కోట్లు భారమైన గాని వెనుకాడకుండా అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాకినేని సమరసింహ, సీతారామయ్య, బి. విజయ రావు, శ్రీలక్ష్మి, కావూరి వాసు, రాజేష్ వర్మ, రమాదేవి రాధాకృష్ణ, విజయ్, శిరీష్, రవి యాదవ్, బి.రాజశేఖర్, సత్యనారాయణ, గుర్రం రంగనాథ్, ఎం.హరి, బి.రవీంద్ర, కొమ్ము శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**'మీకోసం'లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, వరకుమార్, పార్ధసారధి, జాన్సన్, విజయజ్యోతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను ఈపిటిఎస్ వెబ్ సైట్‌లో ప్రతి రోజు అప్ లోడ్ చేయాలని, ఈ ప్రక్రియపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జి భారతిని కలసిన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు





ఒంగోలు, మేజర్ న్యూస్: జిల్లానూతన ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతిని జిల్లా కోర్టు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా న్యాయశాఖ, పోలీస్ శాఖల సమన్వయంతో పనిచేసి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయడంపై ఇరువురు చర్చించారు. న్యాయ, పోలీసు శాఖల సంబంధ బాంధవ్యాలు మరింత మెరుగుపడేలా చేస్తూ, నేరం చేసిన వారికి త్వరితగతిన శిక్ష పడేలా, బాధితులకు న్యాయం అందించేలా పోలీసు శాఖ తరపున కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు.

# శ్రీగిరి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలకు కలశ స్థాపన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు సోమవారం సాయంత్రం కలశ స్థాపనతో ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు కలశస్థాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలాదేవి, కార్య నిర్వాహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్టోబర్ 1వ తేదీ బుధవారం సాయంత్రం శ్రీవారికి ఊంజల సేవ, శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వివిఎస్ వినోద్ కుమార్ చే గాత్ర కచేరి జరుగుతాయి. 2 వ తేదీ గురువారం సాయంత్రం శ్రీవారి తిరువీధి ఉత్సవం, శ్రీ శ్రీనివాస మహిళా కోలాట భజన సమాజం వారిచే కోలాట ప్రదర్శన జరుగుతాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## 25న విజయవాడలో ధర్నా కరపత్రాలు ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని ఎల్బీజీ భవనం నందు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్ జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాఘవులు, వి. మోజేష్‌చే ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళిత గిరిజనుల రక్షణ కోసం వచ్చిన ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమల్లో అనేక లోప భూయిష్టమైన అంశాలను లేవనెత్తుతూ సెప్టెంబర్ 25వ తేదీ విజయవాడలో ధర్నా చౌక్ వద్ద జరిగే ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం బాధితుల ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు.

# జీఎస్టీ 2.0 ద్వారా విప్లవాత్మకమైన మార్పులు: ఎంపి





బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్డీఏ ప్రభుత్వం దేశవ్యాప్తంగా జీఎస్టీ లో కొత్తస్లాబు అమలు చేసిన సందర్భంగా బాపట్లలోని రథం బజారులోని పలు షాపులు వద్ద ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ జిఎస్టి 2.0 విధివిధానాలను ప్రజలకు వివరించారు. ఈసందర్బంగా ఎంపి మాట్లాడుతూ సామాన్యులకు, మధ్యతరగతి కుటుంబాలకు జీఎస్టి 2.0తో భారీ ఊరట లభించబోతుందన్నారు. మొన్నటి వరకు జిఎస్టి అంటే ప్రజలలో గందరగోళం ఉండేదని ముఖ్యంగా పేద మధ్య తరగతి వర్గాల ప్రజలకు జీఎస్టీ ఇబ్బందికరంగా ఉండేదన్నారు. అయితే ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న అన్ని రాజకీయ పార్టీలు చర్చించి జిఎస్టి 2.0 ద్వారా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. ఈ విధానంతో కొన్ని తరహా వస్తువులకు జీరో జీఎస్టీ ఉండగా మరికొన్ని వస్తువులపై జిఎస్టి ప్రభావం పూర్తిగా తగ్గిపోయిందన్నారు. ఇది సామాన్య, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రధాన మోడీ తీసుకున్న గొప్ప నిర్ణయం అని ఎంపీ అన్నారు. డబల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీలో అభివృద్ధి అన్ని విధాలుగా పరుగులు పెడుతుందని ఎంపి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## చిత్తశుద్ధితో పనిచేస్తే సత్ఫలితాలు

### జిల్లా ఇంచార్జి సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: అధికారులు చిత్తశుద్ధితో పని చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని, ప్రతి అర్జీకి తప్పనిసరిగా పరిష్కారం చూపాలని జిల్లా ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్‌ఓ జి.గంగాధర్ గౌడ్ తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు వినతి పత్రాలు ద్వారా తమ సమస్యలను విన్నవించారు. తన పరిధిలోని వాటికి ఆయన అక్కడికక్కడ పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని పరిశీలనకు, మరికొన్నిటిని విచారణకు ఆదేశిస్తూ సంబంధిత శాఖల అధికారులకు పురమాయించారు. ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అర్జీలను గడువులోగా పరిష్కరించాలని, పరిష్కరించిన తదుపరి సంబంధిత అర్జీదారులకు లిఖిత పూర్వకంగా లేఖ పంపాలన్నారు. అర్జీలు పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలని సూచించారు. పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించడానికి అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కలెక్టర్ ఎస్.లవన్న, డిపిఓ ప్రభాకర్ రావు, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

### ట్రావెల్ బస్సు ఢీకొని చెట్టును ఢీకొన్న ఆర్టీసీ బస్సు



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: ట్రావెల్ బస్సు ఢీకొని ఆర్టీసీ బస్సు చెట్టును ఢీకొన్నది. అదృష్టవశాత్తు ఆర్టీసీ బస్సులో ప్రయాణికులకు స్వల్ప గాయాలు మినహా పెద్ద ప్రమాదం జరగలేదు. సోమవారం సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో శ్రీశైలం నుండి తిరుపతి వెళుతున్న రాజస్థాన్ ట్రావెల్స్ బస్సు, శ్రీశైలం నుండి వెంకటగిరి వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు ఈ ప్రమాదం జరిగినది. సంతనూతలపాడు మండలం ఏండ్లూరు డొంక ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగినది. ఈ వంతెన పక్కనే రహదారి మార్జిన్‌లో ఒక మినీ చెరువును తలపిస్తున్నది. అయితే ఆర్టీసీ బస్సు పక్కనే గల చెట్టును ఢీకొని మినీ చెరువులో పడకుండా ఆపినది. రాత్రి వేళల్లో దెబ్బతిన్న ఈ రహదారిలో ప్రయాణం నరకంగా మారినది. ఆర్టీసీ బస్సు చెట్టును ఢీకొని ఆగిపోవడంతో ప్రయా ణికులు ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడ్డారు. సంతనూతలపాడు ఏ.ఎస్.ఐ. జి.వెంకట్రావు ప్రమాద సంఘటన పరిశీలించి కేసు నమోదు చేశారు. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు దెబ్బతిన్న వంతెన పై స్పందించి మరమ్మత్తులు నిర్వహించి ప్రమాదాల నుండి వాహనదారులను విముక్తి కలిగించ వలసిందిగా పలువురు కోరుతున్నారు.

## టీకాలపై రైతులకు అపోహలు వద్దు: జెడి రవికుమార్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పశు పోషకలకు గాలికుంటు వ్యాధి టీకాలు పట్ల ఎటువంటి అపోహలద్దని జెడి రవికుమార్ సూచించారు. మండలంలోని ముండ్లమూరు పోలవరం గ్రామాలలో పశువైద్య శిబిరాలను ఆయన పరిశీలించారు. గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం పట్ల పాలు తగ్గుతాయని అపోగాలొద్దని రవికుమార్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. టీకాలు షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు ఉదయం 6:30 వేయాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో పశువర్ధ శాఖ సహాయకులు అనూష, వెంకటేశ్వర్లు, కుసుమ, నరేంద్ర గోపాల మిత్రులు పాల్గొన్నారు.



## ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రానివ్వొద్దు

**మొదటి పేజీ తరువాయి** కలెక్టర్ సోమవారం తన చాంబర్లో సమీక్షించారు. జిల్లాలో తాగునీటి వనరులు, ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తున్న తీరుపై ఆయన ఆరా తీశారు. కాగా పైపులైన్లు, ట్యాంకర్ల ద్వారా అందిస్తున్న వివరాలను ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ బాల శంకరరావు సందర్భంగా కలెక్టరుకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా త్రాగునీటి ట్యాంకర్ల గమనాన్ని పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. భూగర్భ నీటిమట్టం, వాటిని పెంచేందుకు చేపట్టిన చర్యలను భూగర్భ నీటి వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. వందనం వెల్లడించారు. నీటి వనరుల సంరక్షణ, భూగర్భ నీటి మట్టాన్ని పెంచేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల వివరాలను డ్వామా పీ.డీ. జోసఫ్ కుమార్ తెలియజేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ త్రాగునీటి కోసం ప్రజలు రోడ్డు ఎక్కే పరిస్థితి రాకూడదన్నారు. ట్యాంకర్ల సరఫరాలో ఎస్సీ, ఎస్టీ కాలనీల పట్ల పక్షపాతం ఉండరాదని స్పష్టం చేశారు. నీళ్లు లేనిచోట బోర్లు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయరాదని చెప్పారు. మంచినీటి పథకాల మరమ్మతులు, ఇతర ఖర్చులకు నిధులు మంజూరు చేయిస్తానని కలెక్టర్ తెలిపారు. చెరువులలో పూడిక తీతపైనా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

**ప్రత్యేక యాప్:** తాగునీటి సరఫరాకు సంబంధించి ఎలాంటి సమస్య ఎదురైనా సంబంధిత శాఖల అధికారుల దృష్టికి వెళ్లేలా ప్రత్యేకంగా జిల్లా స్థాయిలో ఒక యాప్‌ను రూపొందించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏయే అంశాలను ఇందులో పొందుపరచాలో అధ్యయనం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు చెప్పారు.

**కలెక్టరేట్లో శాశ్వత కంట్రోల్ రూమ్:** వివిధ అంశాలకు సంబంధించి తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నట్లుగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన 24 గంటలూ పనిచేసేలా కలెక్టరేట్లో ఒక కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ అంశాలు, వర్షాలు, ఇతర విపత్తుల సమయంలో జిల్లా కేంద్రం నుంచి పరిస్థితిని పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయి సిబ్బందికి దిశా నిర్దేశం చేసేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ బి.చిన ఓబులేసు, ఇరిగేషన్ ఎస్.ఈ. వరలక్ష్మి, ఏపీ సిపిడిసిఎల్ ఎస్.ఈ కట్టా వెంకటేశ్వర్లు, డిపిఓ ఎం.వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈవో చిరంజీవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో బాపట్ల జిల్లా టాప్3లో ఉండాలి



**మొదటి పేజీ తరువాయి** జరుగుతుందన్నారు. ఇకపై జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులు అన్ని ఫైల్స్ ఈ – ఆఫీసు ద్వారానే జిల్లా కలెక్టర్‌కు పంపించాలని ఆదేశించారు. ఈనెల 26, 27 తేదీలలో జిల్లా భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందని, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు అందరు సమన్వయం చేసుకొని జిల్లాలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదం ఉన్న గ్రామాలను ముందుగానే గుర్తించి అక్కడ పరిస్థితులు పరిశీలించుకొని అధికారులు అందరు వరదలు ఎదుర్కొవడానికి సిద్దంగా వుండాలన్నారు. జిల్లాలో పారిశుద్ధ్యంపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని, వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు పంచాయతీ సెక్రటరీలు చూడాలని డిపిఓను ఆదేశించారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలను స్వీకరించారు. రేపల్లె మండలం పెనుమూడి వారధిలో ప్రవహిస్తున్న నీటిని పరిశీలించారు. భట్టిప్రోలు మండలం, ఇలేరు పలేపాలెం, తూర్పుపాలెం ప్రాంతంలో ఉన్న కరకట్ట గతం సంవత్సరంలో వచ్చిన వరదలకు దెబ్బతిన్న కరకట్టకు మరమ్మతులు చేపట్టిన కరకట్ట గురించి ఇరిగేషన్ ఏఈ కలెక్టరకు వివరించారు. ఎక్కడైన ప్రమాదం జరుగుతుందని తెలిస్తే వెంటనే పనులు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండి సంబంధిత అధికారులకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో అన్నిశాఖల మండల స్థాయి అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తాత ఆశయాలను కొనసాగిస్తాం

**మొదటి పేజీ తరువాయి** ప్రజానేతగా సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండి, తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకులు మా పెద్దాయన, నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించేవారని అన్నారు. ఉమ్మడి జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, యువత, తెలుగు మహిళలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ రాజాబాబును కలసిన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం, ఇరువురు జిల్లాలోని పరిస్థితుల గురించి చర్చించుకున్నారు.

## బీసీ ఉద్యోగులు కలసికట్టుగా ముందుకు వెళ్లాలి




దర్శి, మేజర్‌న్యూస్: బీసీ ఉద్యోగులందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని వక్తలు కోరారు. బాలికల ఉన్నత పాఠశాల దర్శి నందు బీసీ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం కేజీబీవీ కీర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా యం.ఈ.ఓ రమాదేవి ఖాదర్ మస్తాన్ హెచ్‌యం మండల స్థాయిలో వివిధ విభాగాల ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ జ్యోతిరావ్ ఫూలే, బీపీ మండల, అంబేద్కర్, పెరియార్ నాయకర్, ఛత్రపతి సాహుమహరాజ్ భారత దేశ ప్రజల కోసం ఎంతో త్యాగం చేశారని వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళవలసిన బాధ్యత మనందరిపై ఉందని బీసీ ఉద్యోగుల కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని ఒకరికి ఒకరు సహకరించుకోవాలని తెలియజేశారు. ఇటీవల జిల్లా ఉత్తమ విద్యాశాఖాధికారిగా ఎన్నికైన బి.రమాదేవిని ఘనంగా సన్మానించడం జరిగింది. తదుపరి దర్శి మండల బీసీ ఉద్యోగుల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా గురుబ్రహ్మం, అధ్యక్షులుగా కేజీబీవీ కీర్తి, ప్రధాన కార్యదర్శిగా సురేష్ బాబు, సహాధ్యక్షులుగా బాలసుబ్రమణ్యం, పి.నజీర్, జి.వేణు, ఏ.భ్రమరాంబ దేవి, కోశాధికారిగా గోపవరపు ప్రసాద రావు అధికార ప్రతినిధులుగా బి.వెంకటరావు, అంజయ్య, గౌరవ సలహాదారులుగా ఖాదర్ మస్తాన్, గురుప్రసాద్, టి.రాజశేఖర్, వరకాల వెంకటేశ్వర్లు, పి.రంగారావు, కబీర్ కార్యదర్శులుగా ఎం.శ్రీను, పి.ఖాసిం, ఏడుకొండలు, టి.వెంకటరావు, కేవీ నారాయణ, పి.రాంబాబు, బాజీవలి, బి.శ్రీను, ఎం.సుబ్బారావు, కోటేశ్వరరావు, నారాయణ, రాజు, శ్రీనివాసులు గోపి, మహేష్, సాయి తదితరులను ఎన్నుకోవడం జరిగింది. మరల అక్టోబర్ నెలలో మరో సమావేశం నిర్వహిస్తామని అధ్యక్షులు కీర్తి తెలియజేశారు.

## రెవెన్యూ శాఖలో పదోన్నతులను రెగ్యులర్ చేయాలి

### – జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి, సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. రెవెన్యూ శాఖలో విఆర్వో నుండి సీనియర్ అసిస్టెంట్‌లుగా 2022లో ప్రమోషన్ పొందినవారికి రెగ్యులర్ చేయాలని వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. జిల్లారెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న నలుగురు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ చేయాలని, అందుకు సంబంధించిన అంశాలను వివరించారు. సంఘం నేతల విజ్ఞాపనకు సానుకూలంగా స్పందించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో చిన్నపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి, కార్యదర్శి వరకుమార్, ఎర్రగొండపాలెం తాలూకా అధ్యక్షులు జానీ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామగ్రామానా బీసీ జెండాలు ఎగరాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లా నియోజక వర్గాల కమిటీలతో పాటు, మండల కమిటీలు ఏర్పాటు చేసి,గ్రామ గ్రామాన ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జెండాలు ఎగిరేలా,నిర్మాణ పటిష్ట తకు-విస్తృతికి కృషి చేయాలని,రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పిలుపునిచ్చారు. గిద్దలూరులోని స్థానిక స్ప్రింగ్ బోర్డు పాఠశాల ప్రాంగణంలో జరిగిన మీడియా సమావేశంలో గిద్దలూరు మండల అధ్యక్షులుగా అద్దంకి మధుసూదన్, కార్యవర్గ సంఘం వారికి రాష్ట్ర, జిల్లా నాయకులు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కేసన మాట్లాడుతూ బీసీ 139 కులాల ప్రజలందరి అవస రాలు-ఆకాంక్షలు నెరవేర్చేందుకు, ప్రజలందరి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీల హక్కుల సాధనకు-రాజ్యాంగబద్ధ రక్షణల కోసం పోరాడుతూనే ఉన్నామన్నారు. విద్యార్థుల వసతి గృహాల సమస్య నుండి, జాతీయస్థాయిలో జనగణనతో పాటే కుల గణన చేయాలనే వరకు, అనేక సమరశీల పోరాటాలు నిర్వహించి,ఎన్నెన్నో విజయాలు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం సాధించిం దన్నారు. ఆ ఉద్యమ సంప్రదాయాన్ని-పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకొని, సంఘ బలోపేతానికి, బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జాతీయ-రాష్ట్ర కమిటీల పిలుపులకు స్పందించి, నియోజకవర్గ స్థాయిలో కూడా ఉద్యమ కార్యాచరణను రూపొందించుకొని, పోరాటాలకు సిద్ధపడాలన్నారు. రాష్ట్ర మహిళా కార్యదర్శి జాడి శ్వేత, ప్రకాశం జిల్లా బీసీ అధ్యక్షుడు బలగాని ఆంజనేయులు, డా.జె.వి.నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వం ˊరావు, యువజన రాష్ట్ర అధ్యక్షులు పారేపల్లి మహేష్, ఓ.వెంకటయ్య యాదవ్, పలువురు బీసీ నాయకులు పాల్గొని, నూతన జిల్లా అధ్యక్షుని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## వాసవి అమ్మవారి కళశ స్థాపన, కుంకుమమార్చన

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు విజయదశమి పండుగ సందర్భంగా ప్రారంభించిన దేవి శరన్నవరాత్రులలో భాగంగా సోమవారం శ్రీ కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం అధ్యక్షులు పత్తి ముత్తు కుమరన్ ఇంటి వద్ద నుండి శ్రీ వాసవి అమ్మవారి ఆభరణాలు మేళతాళాలతో ఊరేగింపుగా తెచ్చి దేవ స్థానం నందు అందజేయడం జరిగింది. తదుపరి అమ్మవారి కళశ స్థాపనచేసి కుంకుమార్చన విశేష పూజలు చేయడం జరిగింది. అనంతరం కార్యక్రమం లో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్ర మంలో ఆలయ కమీటీ అధ్యక్షులు ప్రత్తి ముత్తుకుమరన్ ధర్మపత్ని పేరంటల అమ్మడు, కార్యదర్శి శీరాం గోవర్ధనరావు, ఉపాధ్యక్షులు పొన్నూరి రమేష్ కుమార్, వైశ్య సంఘం కార్యదర్శి చుండూరి శ్రీనివాసరావు, కోశాధికారి బాపనపల్లి రూపేశ్వరరావు, గట్టా రమేష్, వాసవీ మహిళా సంఘం అధ్యక్షు రాలు చుండూరి గాయత్రి, కార్యదర్శి అమరా సునీత, కోశాధికారి పి.వంశీప్రి య, విరూపాక్ష యువజన సంఘం ప్రెసిడెంట్ ప్రత్తి పార్థసారధి, కోశాధికారి గొల్లపూడి వినోద్, సలహా సంఘం ప్రతినిధి గొల్లపూడి సుధాకర్ పాల్గొన్నారు.



## శ్రీ వాసవి అమ్మవారి బంగారు కిరీటం ఆభరణముల అలంకరణ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు విజయదశమి పండుగ సందర్భంగా ప్రారంభించిన దేవి శరన్నవరాత్రులలో భాగంగా సోమవారం శ్రీ కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం అధ్యక్షులు పత్తి ముత్తు కుమరన్ ఇంటి వద్ద నుండి అమ్మవారి బంగారు కిరీటము, ఆభరణములు మేళతాళాలతో ఊరేగింపుగా వచ్చి దేవస్థానం నందు అందజేయడం జరిగింది. తదుపరి అమ్మవారి కలశ స్థాపన, జ్యోతి ప్రజ్వలన, కుంకుమార్చన విశేష పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ జరిగినది. ఆలయ కమీటీ అధ్యక్షులు ప్రత్తి ముత్తుకుమరన్ ధర్మపత్ని పేరంటల అమ్మడు, కార్యదర్శి శీరాం గోవర్ధనరావు, ఉపాధ్యక్షులు పొన్నూరి రమేష్ కుమార్, వైశ్య సంఘం కార్యదర్శి చుండూరి శ్రీనివాసరావు, కోశాధికారి బాపనపల్లి రూపేశ్వరరావు, గట్టా రమేష్, పి.వంశీప్రియ, విరూపాక్ష యువజన సంఘం ప్రెసిడెంట్ ప్రత్తి పార్ధసారధి, కోశాధికారి గొల్లపూడి వినోద్, సలహా సంఘం ప్రతినిధి గొల్లపూడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 30 శాతం రాయితీతో మినుము విత్తనాలు పంపిణీ



తర్లుపాడు, మేజర్ న్యూస్: మండలానికి 30 శాతం రాయితీతో 60 క్వింటాళ్ళు టీబీజీ 104 రకం పాలిష్మినుములు అలాట్మెంట్ ఇచ్చినట్లు తెలిపారు. మండలంలోని రైతు సేవాకేంద్రాలకు మండల వ్యవసాయ అధికారి అలాట్మెంట్లు జరిపినట్లు తెలిపారు. 4కేజీల పూర్తి ఖరీదు రూ.552లు సబ్సిడీ 164 రూపాయలు రైతు వాటా రూ. 386.40లు, ఇది ఖరీఫ్ అలాట్మెంట్ కాబట్టి అవసరమైన రైతులు ఈ నెలాఖరులోపు సాగు చేసే రైతులు ఈఅవకాశాన్నివినియోగించుకోవాలని తెలిపారు. రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, సెల్ ఫోన్ తీసుకొని రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసి నగదు చెల్లించిన రెండు రోజులకు విత్తనాలు అందజేయబడతాయి. రబి సీజనకు కావలసినటువంటి విత్తనాలు మరల అక్టోబర్ 1 నుండి అందజేస్తామని తెలియజేశారు. విత్తన శుద్ధికి అవసరమైన ట్రైకోడెర్మా విరిడి మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు కేజీ 50 రూపాయలకు అందజేస్తున్నట్లు తెలిపారు. రైతుల అవసరాల మేరకు కావలసిన మినుము విత్తనాలను సకాలంలో అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు పొలాలు పదునైనందున మినుము పంటను సాగు చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు.

# దేవస్థానంలో దసరా ఉత్సవాలు ప్రారంభం





సీ.ఎస్.పురం, మేజర్ న్యూస్: దేవీశరన్న వరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమ వారం మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని అతి పురాతన మహిమా న్వితమైన శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీ శ్వరస్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాలను వైభవంగా ప్రారంభించారు. ఈసందర్భంగా నూతనంగా నిర్మించిన కామాక్షి అమ్మవారు చంద్రమౌళీశ్వరస్వామి గోపురాలను దేవస్థానం ను రంగులతో శోభాయమానంగా అలంకరణ చేశారు. ఈసందర్భంగా ప్రత్యేక అలంకరణ చేసిన దేవస్థానంలో ఉదయం అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో స్వామివారికి అమ్మవారికి పంచామృత అభిషేకం కుంకు మార్చన పూజలు నిర్వహించి అమ్మవార్లను స్వామివార్లను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేశారు. ఈసందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారు స్వామివార్లను దర్శించుకున్నారు. అదేవిధంగా విజయదశమి సందర్భంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులపాటు అమ్మవారిని విశేష అలంకరణలు చేసి పూజలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

# స్వస్త్ నారి సశక్తి పరివార్‌లో వైద్య పరీక్షలు



కొమరోలు, మేజర్‌న్యూస్: మం డల పరిధిలోని చింతలపల్లె గ్రామపం చాయతీలోని, చింతలపల్లి గ్రామ సచి వాలయంలో సోమవారం స్వస్థనారి సశక్తి పరివార్ కార్యక్రమంలో భాగం గా కొమరోలు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 194 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక హెచ్ఇఓ ఆవులయ్య అధ్యక్షత వహిం చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం కార్యక్రమ ంలో పాల్గొన్న డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో చిన్నారులకు, పెద్దలకు హిమోగ్లోబిన్ టెస్ట్,డయాబెటిస్, సర్వికల్ క్యాన్సర్, సంబంధిత పరీక్షలు నిర్వహించి అవసరమైన చర్యలకు సిఫారసు చేయడం జరిగింది. అనంతరం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మహిళల ఆరోగ్యానికి స్వస్త్ నారీ-సశక్త్ పరివార్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం రూపొందించినట్లు మండల టిడిపి సీనియర్ నాయకులు ఏ.రామకృష్ణంరాజు అన్నారు. సోమవారం మండలంలోని పెదరాజుపాలెం సచివాలయం పరిధిలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మహేష్ అధ్వర్యంలో పంచాయతీ ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా మండలంలోని నల్లమడుగుల సచివాలయంలో సర్పంచ్ సూరిపోగురాజమ్మ అధ్వర్యంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మహేష్, నాయకులు రామకృష్ణంరాజు, దర్శి ఆదినారాయణ, దనేంకుల మాలకొండయ్య, వైద్యసిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీరామ మందిరంలో బతుకమ్మ కలశ స్థాపన, పూజ



వేటపాలెం, మేజర్‌న్యూస్: రావూరిపేట రామమందిరం నందు బతుకమ్మ అమ్మవారి నవరాత్రుల కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభమైనది. అమ్మవారికి కలశ స్థాపన అమ్మవారి పూజ దోగిపర్తి శ్రీనివాసరావు ధర్మపత్ని యోగ్యలక్ష్మి దంపతులచే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సేవా సంఘం ప్రెసిడెంట్ కొత్త శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్ గట్టా రమేష్, దోగిపర్తి వెంకట సుబ్బారావు, సెక్రటరీ ఏవి సురేష్ బాబు, జాయింట్ సెక్రెటరీ శిఖాకొల్లి సూర్యప్రకాష్, ఆత్మకూరి వెంకట సుబ్బారావు, ట్రెజరీ దోగి పర్తి బాలకృష్ణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రణభేరికి తరలిరండి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యాలయంలో నిర్వహి ంచిన రణభేరి సన్నద్ధత కార్యక్రమా నికిడాక్టర్ మొర్రి పిచ్చయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఈ నెల 25వ తేదీన గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నందు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర రణభేరి కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో సభ్యులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఆర్థిక కార్యదర్శి సుబ్బరాయుడు, గౌరవ అధ్యక్షులు రమణారెడ్డి, యుటిఎఫ్ నాయకులు జయ చంద్ర రెడ్డి, మండల నాయకత్వం, సభ్యులు పాల్గొని రణభేరి కార్యక్రమానికి రావడానికి మద్దతును తెలిపారు.

## ఘనంగా దసరా వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోనే స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ముం దస్తు దసరా వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి దసరా గొప్పతనం గురించి విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు చాలా చక్కగా వివరించడం జరి గింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి వెంకటలక్ష్మి, శైలజ, రవికుమార్, రాధిక, పర్వీన్, శివకుమారి, రేఖ, మాధవి, మంజు, అంజలి, రషీద విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలా త్రిపుర సుందరీ దేవిగా వల్లూరమ్మ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మం డలంలోని వల్లూరు గ్రామం నందు వెల సిన శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ వల్లూరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకు మార్చనలు అమ్మవారికి పూలతో ప్రత్యేక అలంకరణలు చేయటం జరిగినది. దేవి శరన్నవరాత్రులలో భాగంగా శ్రీ వల్లూర మ్మ అమ్మవారు మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనం ఇవ్వడం జరిగినది. కార్యక్ర మంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

సూర్య
www.suryaa.com





# చీమకుర్తి శ్రీ హరిహరక్షేత్రంలో వైభవంగా ప్రారంభమైె శరన్నవరాత్రులు

## బాలికలకు నవదుర్గా పూజలు నిర్వహించిన లక్ష్మి పద్మావతి

చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో సోమవారం నుంచి శ్రీ దేవీ శరన్న వరాత్రుల ఉత్సవాలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతులు క్షేత్రంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శ్రీ బాలా త్రిపుర సుందరిదేవి అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులు అందుకున్నారు. సోమవారం ఉదయం శ్రీ వాసవి అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాల అభిషేకాలు నిర్వహించి తదుపరి అమ్మవారికి శ్రీ చక్రార్చన సాయంత్రం ఉభయదాతల చే కుంకుమ అర్చన, అర్యవైశ్య మహిళలచే సామూహిక శ్రీ లలితా సహస్ర నామ సోస్త్రం,ఉభయదాతలు గ్రంధి శ్రీహరి దంపతులు, నూకల ప్రదీప్ దంపతులచే కుంకుమ పూజ, నైవేద్యం, హారతి, తీర్థప్రసాదాల వినియోగం తొమ్మిది మంది బాలికలకు నవదుర్గ పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం రెండవ రోజూ శ్రీ గాయత్రి దేవి అలంకారం, సామూహిక హరిద్రా అభిషేకంతో భక్తులకు అమ్మవారు దర్శన భాగ్యం కలిగిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అల్పాహారం, వాహన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా సుధాకర్ దంపతులు, సువర్చల, అరుణ, ఆర్యవైశ్య మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ రాజాబాబును కలిసిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో ఆయా వర్గాల సమస్యలపై కలెక్టర్‌తో వారు చర్చించారు. కలెక్టర్ ను కలిసిన వారిలో యనమద్ని వెంకటేశ్వర్లు, పొన్నరసు సునీత, పల్లె మణిందర్ దేవ్, మొలతోటి గురవయ్య, కత్తి అనోజీరావు ఉన్నారు.





# ఎస్పీ హర్షవర్ధన్‌రాజును కలిసిన షేక్ రియాజ్, కంది రవిశంకర్, చిట్టెం ప్రసాద్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఇటీవల ప్రకాశం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన హర్షవర్ధన్‌రాజును సోమవారం ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, రవి శంకర్ గ్రూప్ అధినేత, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్, ఒంగోలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిట్టెం ప్రసాద్‌లు మర్యాదపూర్వంగా కలిశారు. ఎస్పీ కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం పలు విషయాలు ఇరువురు ముచ్చటించారు.

# ఉపాధ్యాయుల పాత్ర ప్రశంసనీయం: మంత్రి గొట్టిపాటి

## ప్రధానోపాధ్యాయిని సువర్ణ పద్మావతి ఉద్యోగ విరమణ అభినందన సభ





అద్దంకి, మేజర్‌న్యూస్: కూటమి అధికారంలోకి రావటంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రశంసనీయ మైనదని విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్‌అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని డోలా సువర్ణ పద్మావతి ఉద్యోగ విరమణ అభినందన సభ సోమవారం పాఠశాల ఆవరణలో జరిగింది. ఈసందర్భంగా జరిగిన సభకు ఎం ఈ.వో-2. కే.వి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కూటమి అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ ద్వార 16,300 మంది ఉపాధ్యాయుల్ని నియమించామన్నారు. ఆరు వేలు, పోలీసు కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల కోరిన విధంగానే దసరా సెలవుల్ని పెంచినట్లు గుర్తు చేశారు. సాంఘిక సంక్షేమశాఖామంత్రి, ప్రధానోపాధ్యాయిని సోదరుడు డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ తల్లిదండ్రుల నుంచి వచ్చిన క్రమశిక్షణ, నిజాయితీ, విలువలతో కూడిన ఉపాధ్యాయురాలుగా, ప్రధానో పాధ్యాయు రాలిగా సోదరి రాణించినట్లు చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పటికీ సోదరిపై గల అభిమానంతో హాజరైనట్లు చెప్పారు. అనంతరం సన్మానపత్రాన్ని ఇద్దరు మంత్రులు సన్మాన గ్రహీతకు అందించారు. వివిధ విద్యాలయాలకు చెందిన వారు ఆమెను సత్కరించి జ్ఞాపికలు అందించారు.

# పాలనలో పారదర్శకత, నాణ్యత రెండూ ముఖ్యమే: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల



జిల్లా యంత్రాంగం పరిపాలనలో పారదర్శకంగా, నాణ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డా.వి.వినోద్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా.వి.వినోద్ కుమార్ కలెక్టర్ కార్యాలయ పి.జి.ఆర్.ఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా పరిపాలనలో అన్ని విభాగాలలో ఇతర జిల్లాల కంటే ర్యాంకింగ్లో మొదటి మూడు వలసలలో ఉండే విధంగా సిబ్బంది పని చేయాలని ఆయన అన్నారు. ప్రతి ఉద్యోగి పోటీ తత్వంతో పనిచేయాలన్నారు. పిజిఆర్ఎస్‌కు వచ్చే ప్రతి సమస్యను పారదర్శకతతో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆయన చెప్పారు. పిజిఆర్ఎస్‌కు సంబంధించి నివేదికల విభాగాలను మండల,శాఖల, అధికారుల వారీగా తయారుచేసి అందజేయాలని ఆయన తెలిపారు. పిజిఆర్ఎస్‌కు వచ్చే సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. జిల్లాలో ఏమైనా సమస్యలు ఏర్పడిన యెడల, వాటి విషయాలు తెలుసుకుని సత్వర పరిష్కార చర్యల కొరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డా.వి.వినోద్ కుమార్, డిఆర్‌ఓకు తెలిపారు. ఈ కమాండ్ కంట్రోల్ డిఆర్ఓ ఆధ్వర్యంలో పనిచేస్తుందని ఆయన తెలిపారు. కంట్రోల్ రూమ్ నందు ప్రతి శాఖకు సంబంధించి ఒక ప్రతినిధి ఉండాలన్నారు. ఈ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో రెండు టీవీలను ఏర్పాటు చేసి న్యూస్ చానల్స్‌లో వచ్చే వార్తలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేసి సమస్యల సత్వర పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి నాగిరెడ్డి, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మల్లికార్జున రావు, పిజిఆర్ఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# మచ్చలేని మంచి మనిషి



**మొదటి పేజీ తరువాయి** దామచర్ల ఆంజనేయులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దాయన ఆంజనేయులు తన రాజకీయ జీవితంలో మంచి పేరు సంపాదించుకొని నీతి నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచారని తెలిపారు. మచ్చ లేని మహా నాయకుడిగా కొండేపి నియోజకవర్గ ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించి పారిశ్రామికవేత్తగా, రాజకీయవేత్తగా తిరుగులేని మనిషిగా చరిత్ర కెక్కెరన్నారు. ఆంజనేయులు పార్టీలో చేరినప్పటి నుండి చివరి వరకు ఏ పార్టీలోను మారకుండా టిడిపిలోనే కొనసాగి తమకు మార్గదర్శకంగా నిలిచారని తెలిపారు. ఆయన అడుగుజాడలలో దామచర్ల కుటుంబం ముందుకు నడుస్తుందని తెలిపారు. ఆంజనేయులు వారసులుగా వచ్చినా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, తాను ఆంజనేయులు ఆశయాలను కొనసాగిస్తూ కొండేపి నియోజకవర్గంలో పని చేస్తున్నట్టు తెలిపారు. ఆంజనేయులు చనిపోయి 18 సంవత్సరాలు అయినప్పటికీ నియోజకవర్గంలో ఆయన మీద చెరగని అభిమానం ముద్ర వేసుకుందని తెలిపారు. నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, త్రాగు సాగునీటి సౌకర్యం కల్పించారని తెలిపారు, పొగాకు బోర్డు, ఆర్టీసీ డిపో ఏర్పాటు చేసి ప్రజలకు గుర్తుండి పోయేలా చేశారని తెలిపారు. ఒంగోలులో దామచర్ల ఆంజనేయులు పాలిటెక్నికల్ కాలేజీ, మహిళా డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయడమే కాకుండా, అనేక ప్రాంతాలలో దేవాలయాల నిర్మాణాలు ఏర్పాటు చేశారని తెలిపారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికైనా ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని తెలిపారు. నియోజక వర్గంలో టంగుటూరు, కొండపి, సింగరాయకొండ, జరుగుమల్లి, పొన్నలూరు, మర్రిపూడి మండలాలలోని గ్రామాల ప్రజలు ఆంజనేయులు వర్ధంతిని ఘనంగా జరుపుకోవడం తమ కుటుంబానికి సంతోషంగా ఉందని తెలిపారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు నాయుడుపాలెంలోని ఆంజనేయులు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనడం తమ కుటుంబము ఏనాడో చేసుకున్న అదృష్టమని దామచర్ల సత్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జనార్దన్ తండ్రి దామచర్ల వెంకట కృష్ణారావు, దామచర్ల సత్య తండ్రి పూర్ణచంద్రరావు, నియోజకవర్గ పరిశీలకులు అడకాస్వాములు, మండల టిడిపి అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్, టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, టిడిపి నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, తూర్పు నాయుడుపాలెం సర్పంచ్ తలుపునేని రవికుమార్, నాయకులు ఈదర ప్రభాకర్ నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# ప్రతి అర్జీదారునికి చట్టపరిధిలో న్యాయం చేస్తాం: ఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: మానవీయ కోణంతో వ్యవహరిస్తూ అర్జీలను చట్టపరిధిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారులతో జిల్లా ఎస్పీ ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మానవీయ కోణంతో వ్యవహరిస్తూ అర్జీలను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు.



సుమారు 80 సంవత్సరాల వయస్సు కలిగిన భట్టిప్రోలుకు చెందిన మాజీ ఆర్మీ ఉద్యోగి బత్తుల సుబ్బారావు తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చినాడు. అతడు నడవలేక ఇబ్బంది పడుతున్న పరిస్థితిని గురించి సిబ్బంది ద్వారా జిల్లా ఎస్పీ తెలుసుకున్నారు. వెంటనే స్వయంగా వృద్ధుడి వద్దకు వెళ్ళి అతడితో ఆప్యాయంగా మాట్లాడి అతడి సమస్యను గురించి అడిగి తెలుసుకున్నారు. మానవీయత కోణంలో వ్యవహరిస్తూ వృద్ధుని సమస్యను పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. అత్తారింటి వేధింపులు, భూవివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీల మోసాలు ఇతర పలు సమస్యల పరిష్కారం కోసం మొత్తం 65 మంది పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## కనకదుర్గమ్మకు పూజలు నిర్వహిస్తున్న దంపతులు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సంకటి వారి వీధిలో కాపు సంఘం మహిళా సభ్యులచే ప్రత్యేక పందిరి ఏర్పాటు చేసి కనకదుర్గమ్మ అమ్మవారి ప్రతిమను ప్రతిష్టించారు.నవరాత్రుల ప్రారంభోత్సవం తొలిరోజు సోమవారం అమ్మవారి పూజలను పోతన శివ నాగేశ్వరరావు(బాస్)..వెంకటేశ్వరమ్మ దంపతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నవరాత్రులు సందర్భంగా ప్రతినిత్యం అమ్మవారికి పూజలు నిర్వహిస్తామన్నారు. భక్తులచే కార్తికేయ శర్మ పూజలు నిర్వహింప చేశారు. ఈ కార్యక్రమాలను కమిటీ సభ్యులు యర్రంశెట్టి పద్మ,కూరేటి ధనలక్ష్మి, కూరేటి కోటేశ్వరమ్మ,జొన్నకూటి లక్ష్మి,య ర్రంశెట్టి వెంకాయమ్మ,యర్రంశెట్టి వనజాక్షి, యర్రంశెట్టి శివ,యర్రంశెట్టి శ్యామసుందరి,పావనిలు పరిరక్షించగా జొన్నకూటి వెంకటేశ్వర్లు,యర్రంశెట్టి రాంబాబు తదితరభక్తులు పాల్గొన్నారు.



## సంఘం డెయిరీ ఉత్పత్తులతో ఆరోగ్యం

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో పెట్టుకొని సంఘం డైరీ ఆధ్వర్యంలో వివిధ ఉత్పత్తులను తయారు చేయటం జరుగుతుందని సంఘం డైరీ రేపల్లె నియోజకవర్గం డీలర్ వాక లక్ష్మణ ప్రసాద్ అన్నారు. సోమవారం పట్టణంలోని వివిధ ప్రదేశాలలో సంఘం డైరీ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగం డైరీ కేవలం పాలు పెరుగు మాత్రమే కాకుండా చిన్నారులు, పెద్దలు విరివిగా వాడే అనేక రకాల నాణ్యమైన స్వీట్లు తయారుచేసి ప్రజలకు అందిస్తుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పెద్ద వయసు వారిని దృష్టిలో ఉంచుకొని వారికి మంచి ఆరోగ్యంతో పాటు బలాన్ని చేకూర్చే షుగర్ ఫ్రీ స్వీట్లు తయారుచేసి విక్రయించడం జరుగుతుందన్నారు. సంఘం స్వీట్ల పట్ల ప్రజలకు అవగాహన కలిగించే రీతిలో పట్టణంలో స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రదర్శనగా ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరీ నిర్వాహకులు, విక్రయదారులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ, నిర్మలా సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ డాక్టర్ జెవి నారాయణ మాట్లాడుతూ మెక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియాను ప్రజలకు అలవాటు చేయడానికి భారత మాత ముద్దు బిడ్డ భారత ప్రధాని నరేంద్ర మోదీ జిఎస్టి తగ్గింపు చేయడం చాలా సంతోషం ప్రజలు వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వము ఆదేశాల మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ల చిత్ర పటాలకు పాలాభిషేకం గిద్దలూరు పట్టణములో గాంధీ బొమ్మ సెంటర్‌లో నిర్వహించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనే యులు, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,సీనియర్ నాయకులు కె.చంద్ర మోహన్, ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి బాధుల్ల,కొప్పుల నర్సింహులు, ముప్పూరి శ్రీనివాసులు, మునగ నూరి రామకృష్ణ, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ బిజెవైఎం ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


రేపల్లె, మేజర్‌న్యూస్: ఎన్ సి సి క్యాడట్లు పరిసరాల పరిశుభ్రత స్వచ్ఛత కార్యక్రమాలలో పాల్గొనటం ఒక విధంగా దేశ సేవ లాంటిదే అని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య కొనియాడారు. సోమవారం స్థానిక శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ సి సి క్యాడట్స్, ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గల ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ పరసరాలలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వసంతం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రామాలలో పట్టణాలలో పరిశుభ్రత గురించి వివరించాలని ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతుండడంతో పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఎన్ సి సి అధికారి కె బాలాగురవయ్య మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమం క్యాడట్లలో సేవా భావాన్ని నింపుతుందని పేర్కొన్నారు. ఎన్ సి సి జూనియర్ అండర్ ఆఫీసర్ ఎన్ హేమంత్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం తమకి ఎంతో సంతోషం కలిగించిందని, ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలలో పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి హెడ్ నర్స్ జాన్సీ లక్ష్మీ, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏఓఐ పోరాట ఫలితమే జిఎస్టీ రద్దు

కనిగిరి, మేజర్‌న్యూస్: ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ ఏఓఐ పోరాట ఫలితంగా ఇన్సూరెన్స్ పాలసీ లపై జిఎస్టిని రద్దు చేశారని యూనియన్ జోనల్ కమిటీ సభ్యులు సిఎం కొండయ్య అన్నారు. 2017లో జీఎస్టీ ప్రవేశపెట్టిన నుంచి అనేక దశలలో అనేక రూపాలలో శాటిలైట్, బ్రాంచ్, డివిజన్, ఆల్ ఇండియాలో, స్థాయిలలో పోరాటాలు నిర్వహించి జిఎస్టి రద్దు చేసేవరకు అవిశ్రాంతంగా పోరాటం చేసిన ఘనత కూడా ఏఓఐ దక్కిందన్నారు. సోమవారం జీఎస్టీ రద్దుచేసిన సందర్భంగా కనిగిరి శాటిలైట్ కార్యాలయం నందు ఏఓఐ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకు



న్నారు. ఈ సందర్భంగా ఏజెంట్లుకు, అధికారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వి.కే.రావు, ఏ.రాజశేఖర్ నాయకులు మీనిగ మధు, రాయళ్ళ సుబ్బరాయుడు, అనూక్, వీరపునేని చెన్నయ్య, ఎస్.ప్రభాకర్, నీరుకట్టు శీను, ఉమా, ఎస్.తిరుపతిరెడ్డి, పి.మహేష్ పాల్గొన్నారు.



## మాదాకద్రవ్యాలపై అవగాహన

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సూరారెడ్డిపాలెంలోని శ్రీనిధి ఫిషరీస్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రైవేట్ లెక్చరర్లు, ఉపాధ్యాయుల సంఘం మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం మాదకద్రవ్య దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాల గురించి విద్యార్థులను చైతన్యవంతం చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ వి.విజయ్ రత్నం అధ్యక్షత వహించగా జెకె ఒకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఎ.క్రిస్టోఫర్ మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన పెంచుతూ కీలక ఉపన్యాసం ఇచ్చారు. ఏపిఎల్‌టి సభ్యులు జాన్ శామ్యూల్, మహేశ్వర చారి, సాల్మన్, బ్రహ్మయ్య, సాయి రాజేష్, నరేష్ పాల్గొన్నారు.

## స్వస్థ్ నారీ సశక్త్ పరివార్‌పై అవగాహన

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కె.రాజుపాలెం నందు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ సందర్భంగా వైద్య శిబిరాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కరేడు వైద్యాధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ స్త్రీలకు వచ్చేటు వంటి క్యాన్సర్ల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్లకు చికిత్స సులభతరం అవుతుందని ప్రజలందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. బాలింతలు గర్భవతులు తీసుకోవలసిన సమతుల్యమైన ఆహారం వ్యాక్సిన్‌ల గురించి



వివరించారు. అలాగే పోషణ మాసోత్సవాల్లో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు స్టాల్స్ ఏర్పాటు చేసి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు సమగ్ర శిక్ష ద్వారా ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సమగ్ర శిక్ష ఎస్పీడీ ఐఏఎస్ బి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్కూల్ ఎడ్యుకేషన్ విభాగంలో 10 రకాల వృత్తి విద్య కోర్స్‌లు నిర్వహించటం జరుగుతున్నవి అందులో భాగంగా జడ్పీ హెచ్ఎస్ ప్లస్ గిద్దలూరు పాఠశాలలో బ్యాంకింగ్, రిటైల్ కోర్స్ లు నిర్వహించడం జరుగుతుంది. బ్యాంకింగ్ కోర్స్ చదువుతున్న విద్యార్థులు పోస్ట్ ఆఫీస్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఆర్ఎస్‌సి సెంటర్ తదితర ఫైనాన్షియల్ సంస్థలలో ఇంటర్న్‌షిప్ చేయుచున్నారు. రియల్ టైం వర్క్ ఎక్స్పీరియన్స్ పొందుతూ జీవితంలో మంచి లక్ష్యాలను సాధిస్తూ ఉన్నత స్థాయిలో స్థిరపడాలని కోరుకుంటూ వృత్తి విద్యా శిక్షకులు బోగోలు చంద్రశేఖర్, పోల కిరణ్మయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.సిద్దేశ్వర శర్మ, గిద్దలూరు ఎంఈఓ అశ్విన్ కుమార్, పోల నాగ భూషణ్ రెడ్డి, కావాడి వెంకటేశ్వర్లు కొమరోలు ఎంఈఓ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్మార్ట్ కార్డులు పంపిణీ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు ఆదేశాల మేరకు రైస్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారం పట్టణంలో కోళ్లపూడి వారి వీధిలోని కూటమి నేతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో



దమ్ము సుధీర్, టిడిపి పార్టీ నాయకులు, వార్డు అధ్యక్షులు జిట్టా శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షులు దేగల వరప్రసాదరావు, బూత్ కన్వీనర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జిట్టా కన్యాకుమారి, బొమ్మిశెట్టి శివరామకృష్ణ, గెల్లి దిలీప్ కుమార్, కోళ్ళపూడి సీతారామాంజనేయ ప్రసాద్, కావటి బాజీ సత్యేంద్ర, కొట్ట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## బాల త్రిపురసుందరీదేవిగా పెద్దమ్మతల్లి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విజయదశమి పండుగ సందర్భంగా సి.ఎస్.పురంలోని వి.ఆర్.నగర్ నందు వెలసిన శ్రీరాచూరి పెద్దమ్మతల్లి దేవస్థానం నందు అమ్మవారిని బాలాత్రిపురసుందరీదేవిగా అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం పెద్దమ్మతల్లికి పంచామృత అభిషేకం నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పెద్దమ్మతల్లిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పెద్దమ్మతల్లి దేవస్థానం నందు అమ్మవారిని విశేష అలంకరణ చేసి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు భక్తులు పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.




## రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్లు తొలగింపు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని దాసరి కాలనీ వెళ్లే రహదారిలో పిచ్చిచెట్లు, ముళ్లకంపలు దట్టంగా పెరిగిపోయి ప్రజలు రాకపోకలు సాగించేందుకు అడ్డంకిగా మారాయి. రోడ్డుపైకి చెట్ల కొమ్మలు వ్యాపించడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు ఈ సమస్యను బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చ నాయకులు తంగిరాల శ్రీరామ్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వాళ్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి గ్రామస్తులు పడుతున్న బాధలు వారికి వివరించారు. స్పందించిన మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, పంచాయతీ సెక్రటరీ శివ కోటేశ్వరరావు స్పందించి తక్షణమే జెసిపితో ముళ్ళ కంపును తొలగించారు. వారికి బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు దీంతో రహదారి ఎప్పటిలాగా విశాలంగా మారడంతో పాటు దారి కనబడకుండా అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడంతో వాహనదారులు, పాదాచారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే

భట్టిప్రోలు,మెజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వెల్లటూరు గ్రామానికి చెందిన ఇరువురికీ రూ 3 లక్షల ఫండ్ మంజూరయింది. గ్రామానికి చెందిన ఇరువురు అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల లో చేరారు.వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ ను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బత్తుల చినసోమయ్య కు రూ 2,78,600 లు, బాణవత్ శైలజ కు రూ 25,000 లు,ఎల్ ఓ సి రూపం లో మొత్తం రూ 3,03,600 లు,మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారి వారి యొక్క కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి రూపం లో మాజీ మంత్రి వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు ఆనంద బాబు అందించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్యశ్రీనివాస కుమార్,వెల్లటూరు ఎంపీటీసీ వాకా వెంకటనారాయణ, కేతావత్ రమేష్ పాల్గొన్నారు.

## కామాక్షిదేవికి బాలాత్రిపురసుందరీదేవి అలంకరణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విజయదశమి పండుగను పురస్కరించు కుని సిఎస్ పురం శివాలయంలో జరుగుతున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మొదటిరోజు సోమవారం కామాక్షి అమ్మవారిని బాలాత్రిపుర సుందరీ దేవిగా అలంకరణ చేసి పూజలను అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారి మూలవిరాట్టును పట్టువస్త్రాలు పూలమాలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో పట్టణంలోని అధికసంఖ్యలో భక్తులు పాల్గొని బాలాత్రిపుర సుందరీదేవిగా అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# నూతన కంటి సేవా సెంటర్‌ను ప్రారంభించిన ఎరిక్షన్





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలోని ప్రభుత్వ వైద్యశాలలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్య క్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నూతనంగా ఏర్పాటు చేసిన కంటి సేవ సెంటర్‌ను రిబ్బన్ కట్ చేసి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో దోర్నాల మేజర్ పంచాయితీ సర్పంచి చిత్తూరి హారిక వైద్యులు కృష్ణారెడ్డి, ఖాదరయ్య, వైద్య సంజీవు, లావణ్య, చింతల వైద్యాధికారి యాగ్నిక్ మండల తెదేపా అధ్యక్షుడు ఏరువ మల్లికార్జున రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు షేక్ మాబు, జనసేన మండల కన్వీనర్ కేతి. వెంకట మురళి బట్టు విద్యా సంస్థల చైర్మన్ బట్టు రమణారెడ్డి, దోర్నాల మాజీ సర్పంచ్ హెచ్చా హర గోపాల్, పప్పుతి సుబ్బారావు, మాజీ జెడ్పిటిసి జంగిలి పిచ్చయ్య, జడి లక్ష్మయ్య, కొప్పుల సుబ్బా రెడ్డి ప్రకాశం జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి, తంగిరాల సీతారెడ్డి, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, అమ్మిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, అమ్మిరెడ్డి మల్లారెడ్డి, దేసు నాగేంద్రబాబు, బియలకపాటి చెంచయ్య, చిట్టి శివారెడ్డి, తాతి రెడ్డి, కటికల దానం, కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, కర్రేవుల రాజేంద్ర, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెల్లగట్లలో కాలువకు గండి - రైతుల ఆవేదన





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని ముటుకుల గ్రామ పంచాయతీ పరిధిలోని తెల్లగట్ల గ్రామంలో వర్షాలు విపరీతంగా కురుస్తున్నాయి. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావంతో గ్రామంలోని కృష్ణరెడ్డి చెరువు కాలువకు గండి పడింది.ఈ గండి కారణంగా చెరువుకు పోవాల్సిన నీరు మొత్తం వృథాగా పోతున్నాయి. చెరువుని ఆధారంగా పంట సాగు చేసే రైతులకు ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కాలువకు గండి కారణంగా రైతుల పొలాలకు వెళ్లే ప్రధాన రహదారి కూడా కొట్టుకుపోవడంతో గ్రామ ప్రజలు, రైతులు పొలాలకు చేరుకోలేక ఇబ్బందులు పడుతు న్నారు. గ్రామస్థుల చెప్పిన ప్రకారం, చెరువులో ప్రతి సంవత్సరం నీరు నిల్వతో పంటలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. అయితే ఈసా రి గండి కారణంగా నీరు వృధాగా పోవడంతో చెరువు కింద బోర్లకు నీరు రాక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు నీరు నిలువ లేక పోతే తాగునీటి సమస్య కూడా తలెత్తే అవకాశం ఉందని గ్రామస్థులు అంటు న్నారు. ప్రజాప్రతి నిధులు, అధికారులు వెంటనే స్పందించి కాలు వను శ్వాస్వత పరిష్కారం చేయించి,దారిని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లేకపోతే రైతుల జీవనాధారమైన పంటలు ఎండిపోవ డంతో పాటు గ్రామ ప్రజలు అన్ని విధాల నష్టపోయే అవకాశం ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## భక్తులతో పోటెత్తిన బండ్లమ్మ ఆలయం



80వ అమావాస్య సందర్భంగా పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు గ్రామంలో గల శ్రీ భగలాముఖి అమ్మవారి ఆలయంలో 80వ అమావాస్య, మహాలయ అమావాస్య సందర్భంగా సుదూర ప్రాంతాల నుండి భక్తకోటి అశేషంగా తరలిరావడంతో చందోలు గ్రామం యావత్తు భక్తులతో నిండిపోయింది. దాదాపుగా రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల దూరం వివిధ వాహనాలతో ట్రాఫిక్ స్తంభించుకోగా చందోలు పోలీసు వారు బందోబస్తు నిర్వహించి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సర్వీసు చేశారు. అమ్మవారి దర్శనానికి దాదాపుగా రెండు గంటల సమయం పట్టింది ఈరోజు అమ్మవారికి నాగ కన్య మానసాదేవిగా అలంకారం జరిపించి విశేష పూజా కార్యక్రమాలు చేసి హెూమ కార్యక్రమాలను తెనాలికి చెందిన పండితుల చేత ప్రారంభం చేయించారు. తొలుతగా గణపతి, నాగదేవత, వారాహి, అష్టభైరవ భగలాముఖి హెూమాలు జరిపి భక్తుల చేత ఎండుమిర్చితో వారి కోరికలు నెరవేరాలని హెూమల్లో సమర్పణచేయించారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా గుంటూరు జిల్లా జడ్జి కళ్యాణ చక్రవర్తి, హైకోర్టు కి సంబంధించి భవాని విజయ డైరీ చైర్మన్ పోలీస్ అధికారులు దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. బాపట్ల కు చెందిన లక్ష్మీ శ్రీనివాస భక్త బృందం తరపున దాదాపుగా 30 మంది వాలంటీర్లు వచ్చి భక్తులకి కావలసిన అన్ని రకాల సేవలు అందించారు. మన్నం నాగ వెంకట శ్రీకర్ మచిలీపట్నం వారు భక్తకోటికి ప్రసాద ఉభయ దాతలుగా వ్యవహరించారని ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు.

## శ్రీ ఘుటిక సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న అన్నా




మార్కాపురం, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం నందు సీతారమపురం మండలంలో గల ఘుటిక సిద్దేశ్వరస్వామి, ఇష్ట కామేశ్వరి అమ్మవారిని గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.




## నిషేధిత వస్తువులు తరలిస్తే కఠిన చర్యలు: సిఐ రాంబాబు

బాపట్ల, మేజర్‌న్యూస్: మాదక ద్రవ్యాలు నిషేధిత వస్తువులు అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ రాంబాబు హెచ్చరించారు. సోమవారం పట్టణంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనదారులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. వాహనాల ద్వారా మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలను అక్రమంగా తరలిస్తూ చట్టా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని చెప్పారు. అదేవిధంగా వాహనాలు నడిపే సమయంలో తగిన పత్రాలను విధిగా కలిగి ఉండాలని వాహనదారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## బాలత్రిపుర సుందరీ దేవి అలంకరణలో వాసవి అమ్మవారు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొలి రోజు అమ్మవారిని బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణ చేశారు. ఉత్సవాలలో భాగంగా పెళ్లి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు అర్చకులు సువర్ణ సుబ్బారావు నేతృత్వంలో వివిధ రకాల పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 7 గంటలకు చీరాల కు చెందిన శ్రీ లలితా కామేశ్వరి భక్త బృందంచే శ్రీ వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాలన్నియు పాలక మండలి అధ్యక్షులు ఊటుకూరి రామకోటేశ్వరరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అరవపల్లి హనుమంతరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోకూరి శ్రీనివాసరావు, కోశాధికారి నేరెళ్ల శ్రీనివాసరావు, మరియు పాలకమండలి పర్యవేక్షించారు.

సూర్య
www.suryaa.com



# ఉపాధి హామీ పనుల్లో జాప్యం లేకుండా చూడాలి: కలెక్టర్



**సూర్య ప్రతినిధి, బాపట్ల,**

జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ముమ్మరంగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ఉపాధి హామీ పథకం, జి.ఎస్.డబ్ల్యు. ఎస్ సేవలు, స్వామిత్వ, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీలో అవసరం మేర ఇంకుడు గుంతలు మంజూరు చేయాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ పథకం క్రింద వర్మి కంపోస్ట్ యార్డులు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో ఉపాధి హామీ పథకం క్రింద పనులు చేపట్టాలని ఆయన అధికారులకు చెప్పారు. జిల్లాలో స్వామిత్వ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారు లకు చెప్పారు. జిల్లాలో జి. ఎస్.డబ్ల్యూ.ఎస్ సేవలను మరింత వేగవంతంగా ప్రజలకు అందించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో జి.ఎస్. డబ్ల్యూ.ఎస్ సేవలను పెండింగ్ లేకుండా సత్వరమే ప్రజలకు అందించాలని ఆయన చెప్పారు. మనమిత్ర క్యాంపు మరియు ఆధార్ సీడింగ్ వాహనాల లక్ష్యాలను పూర్తి చేయా లని ఆయన అధికారులకు చెప్పారు. కర్లపాలెం మండల పరిషత్ అభివృద్ధిఅధికారి అభివృద్ధి పనుల అమలులో వెనుకబడి ఉన్నారని పద్ధతి మార్చుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జి.ఎస్ బ్ల్యూ.ఎస్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేత



చీరాల, మేజర్‌న్యూస్: చదువులోనూ, కళలలోనూ, క్రీడలలోనూ ప్రతిభ చూపిన వారికి గుర్తింపు తప్పనిసరి. ఆ గుర్తింపునే పురస్కారాల రూపంలో అందజేయడం సంతోషకరమని సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల రిటైర్డ్ లైబ్రేరియన్ పుల్లగూర జయశీలరావు అన్నారు. కళాశాల స్థాపకులు పుల్లగూర జయరావు, సలగల ఇశ్రాయేలు మెమోరియల్ స్ఫూర్తి పురస్కారాలను జయరావు కుమారుడైన జయశీలరావు ఈ నగదు పురస్కారాలను అందజేశారు. సోమవారం కళాశాల కరస్పాండెంట్ విద్యాసాగర్, ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చ్ సంఘ కాపరి పిల్లి దేవదాసు వాక్య పరిచర్య అందించి బాలుడు నడవవలసిన త్రోవను కూర్చి యువతకు వివరించారు. అనంతరం 2024 - 25 విద్యా సంవత్సరంలో ఎంపీసీ, సీఈసీ గ్రూపులలో ప్రథమ మరియు ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పురస్కారం అందజేశారు. ఎంపీసీలో ఐశ్వర్య అనే విద్యార్థి మొదటి స్థానంలో నిలువుగా ద్వితీయ స్థానంలో టి. దాసు సీఈసీ లో ప్రథమ స్థానంలో ఎల్. రాజేష్ ద్వితీయ స్థానంలో నల్లిబొయిన అయ్యప్ప బహుమతులను అందుకు న్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పిల్లల్లో ప్రతిభను వెలికితీయడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చూపిన కృషి అభినందనీయం అన్నారు. ప్రతిభకు లభించిన గుర్తింపుతో మరింత మంది ముందుకు రాబోతున్నారు అన్నారు. బహుమతులు అందుకున్న విద్యార్థులు ఆనందంతో మెరిశారు. తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైడ్ పిడి.డి.విద్యాసాగర్, కె.ఎం. నవరత్న కుమారి, అధ్యాపక సిబ్బంది మం జుల ,సుమ, చినపాప, షీలా, రవిచంద్ర, గాస్పర్, అధ్యాపకేతర సిబ్బంది వినీల, నీలిమ, జార్జ్ విన్సెంట్, జ్యోతి, అక్తరున్నిస ,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జర్నలిస్టులు సహకరించాలి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పాలక నేతలైన నాయకులకు ప్రభుత్వానికి తెలియజేసి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే వారే జర్నలిస్టులని త్రిపురాంతకం మండల బిజెపి నాయకులు అన్నారు. జిల్లా బిజెపినాయకులు కోండ్రు పిచ్చయ్య, మండల బిజెపి పార్టీ అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున రావుల ఆధ్వర్యంలో జర్నలిస్టులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా మండల పార్టీ నాయకులు కొండ్రు పిచ్చయ్య సముద్రాల మల్లికార్జునరావులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో తమ పార్టీ కూడా భాగస్వామియేనని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వానికి తమ వంతుగా రాష్ట్రంలోని సమస్యలను కేరాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని అందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా బిజెపి సహకారం తీసుకుని అభివృద్ధి బాటలో ప్రభుత్వాన్ని నడిపించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని వారు అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చే విషయంలో జర్నలిస్టుల పాత్ర ప్రధానమైనది అని ఈ విషయంలో అక్రమ పద్ధతుల కు పాల్పడేవారు జర్నలిస్టులపై దాడులు చేసే ప్రయత్నం చేస్తే వారి పనితీరును ఖండిస్తామని అంతేకాక జర్నలిస్టులందరికీ తమ పార్టీ సహకారంగా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమానంతరం మండలంలోని జర్నలిస్టులందరినీ మండల బిజెపి పార్టీ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి కె.పిచ్చయ్య, జిల్లా నాయకులు బందెల నరసయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సముద్రాల మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు పి.రాజేశ్వరరావు, మండల పార్టీ కార్యదర్శి నాసరరెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ఎన్.వీరాంజనేయులు యాదవ్, సీనియర్ జర్నలిస్టులు ఎం.కోటయ్య, ఎస్ఎస్ఎన్ బాబు, నూతి శ్రీనివాసరావు, ఊట్ల వెంకటేశ్వర్లు, అన్ని పత్రికల విలేకరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: డిజిటల్ అరెస్ట్ (ఆన్లైన్ వీడియో కాల్‌లో అరెస్ట్) అనేది లేదని, డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ నేరగాళ్లు చేసే వీడియో కాల్స్‌కు స్పందించవద్దని ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రజలకు తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ సైబర్ నేరాల పై ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రచార పోస్టర్లు, కరపత్రాలను సోమవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో, సైబర్ నేరాలు కూడా అంతే వేగంతో పెరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరిగి, ఇంటర్నెట్ ప్రతి ఇంట్లోకి ప్రవేశించడంతో సైబర్ నేరగాళ్లు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని, ఆ మోసాలకు బలికాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఇటీవల చీరాలలో ఒక విశ్రాంతి ఉద్యోగిని డిజిటల్ అరెస్ట్ పేరుతో భయభ్రాంతులకు గురిచేసి అతని వద్ద నుండి సుమారు కోటి పదిలక్షల నగదును సైబర్ నేరగాళ్లు దోచుకున్నా రన్నారు. విద్యావంతులు సైతం సైబర్ నేరాల బారిన పడుతుండడం మనం చూస్తున్నామన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకువచ్చేందుకు ఈ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టామ న్నారు. డిజిటల్ అరెస్ట్, పీఎం కిసాన్ యాప్ ఏపీకే ఫైల్స్ మోసాలు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, నకిలీ లోన్ యాప్స్, పార్ట్ టైం జాబ్స్, నకిలీ వెబ్సైట్లు, బ్యాంకింగ్, ఈ కామర్స్, సోషల్ మీడియా వంటి పలు రకాల మోసాలకు సైబర్ నేరగాళ్లు పాల్పడుతూ బాధితుల వద్ద నుంచి నగదు కొల్లగొడుతున్నార న్నారు. బాపట్ల జిల్లా ప్రజలకు సైబర్ నేరాలు జరుగుతున్నా తీరు పట్ల అవగాహన కల్పించి వారి లో చైతన్యం తీసుకు వచ్చేందుకు ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని ఎస్పీ తెలి పారు. పాఠశాలలు, కళాశాలలు, ముఖ్యమైన ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించ నున్నామని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతోనే మంచి ఆరోగ్యం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పోషకాహార మాసోత్సవాలలో భాగంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మీబాయి మాట్లాడుతూ తల్లులకు పోషకాహారం ప్రాముఖ్యత, గర్భిణులు, శిశువులు, చిన్నారులు తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు. శిశువుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం తల్లులకు తప్పనిసరిగా పోషకాహారం అందించాలని తెలిపారు. సమతుల ఆహారం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు క్రమం తప్పకుండా గుడ్లు, పాలు, పప్పులు, ఆకు కూరలు, పండ్లు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిబ్బంది కూడా మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. చిన్నారుల్లో రక్తహీనత, పోషకాహార లోపాలు లేకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ అంజమ్మ, అంగన్వాడి కార్యకర్త అనూష బాయి, ఆశ వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## బాలా త్రిపుర దేవి అలంకరణలో అమ్మవారు




అద్దంకి మేజర్ న్యూస్. ధన్వంతరి దత్త పాదుకా క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు అలంకరణ బాల త్రిపుర దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారికి పసుపు కొమ్ములతో విశేషార్జన జరిగింది. లలితా సహస్రనామం సామూహికంగా 108 మంది మహిళలచే కుంకుమార్చనతో నిర్వహించడం జరిగింది. అమ్మవారికి విశేషంగా ఖడ్గమాల త్రిశతి అష్టోత్తర శతనామములతో చూడచోపచార పూజలు నిర్వహించి దత్త కాగడ హారతి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం కమిటీ మెంబర్లు నాగసూరి హనుమత్ ప్రసాద్ మామిడి రాంబాబు, ధర్మవరపు శ్రావణ్ కుమార్, తదితరులు నిర్వహించారు. మారం శేషుబాబు తదితరులు పర్యవేక్షించారు.




## జార్జి ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కన్వెన్షన్

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కన్వెన్షన్ -2025ను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం డి.ఎస్.పి యు .నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు రాగింగ్ మహమ్మారి బారిన పడి బంగారు భవిషత్తు ను పాడు చేసుకోవద్దు అని, తల్లిదండ్రులు యెంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తూ ఉన్నారని వారి సంతొషం కోసం బాగా కష్టపడి చదివి మంచిగా సెటిల్ అవ్వాలి అని అన్నారు. ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా మా కళాశాల దినాలు మాకు గుర్తుకు తెప్పిస్తున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు తమ సందేశంలో విద్యార్థులు అసాంఘీక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. రూరల్ ఎస్సై అంకమ రావు విద్యార్థులు సత్ప్రవర్తనతో తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు..తర్వాత విద్యార్థుల యుజిసి/ఏఐ సిటిఈ ఆన్లైన్ అఫిడవిట్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పిని సిఐని, రూరల్ ఎస్సైలని కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, డాక్టర్ సాధు నాయక్, ప్రొఫెసర్ సత్యనారాయణ, డిసిప్ల్ ప్లైన్ కమిటీ వైస్ చైర్మన్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ డానియల్ డేనియల్ ప్రొఫెసర్ విజయబాబు, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ప్రజలకు నమ్మకంతో ఉత్తమ సేవలు అందించాలి: ఎస్పీ



పామూరు, మేజర్‌న్యూస్: నేరాల కట్టడికి గట్టి చర్యలు తీసుకుని ప్రజలకు నమ్మకంతో ఉత్తమ సేవలు అందించాలని ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు తెలిపారు. సోమవారం సాయంత్రం పామూరు పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లలో నిర్వహించే పలు రికార్డులు పరిశీలించి నమోదైన కేసులపై ఆరా తీశారు. స్టేషన్ పరిధిలోని నేరాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మెరుగైన పోలిసింగ్ చేయాలని ఎస్పీ. అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా ఉత్తమ సేవలు అందించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉండాలని ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్లలో లాకప్ గదులు, రిసెప్షన్, మహిళా సహాయ కేంద్రాలు, కంప్యూటర్ రూమ్‌లు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ పరిసరాలను, క్రైమ్ మ్యాప్‌ను పరిశీలించారు. వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలను పరిశీలించి, వాటిని త్వరితగతిన డిస్పోజల్ చేయాలని సూచించారు. స్టేషన్ ఆవరణ పచ్చదనం, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పాత పెండింగ్ కేసుల పురోగతి దర్యాప్తు విధానాలపై సిఫార్సులు చేశారు. స్టేషన్ పరిధిలో నేరాలు, శాంతి భద్రతలపై అడిగి తెలుసుకొని ఎక్కువగా జరిగే నేరాలపై అధికారులను సంప్రదించారు. దొంగతనాల కట్టడి, మిస్సింగ్ కేసులు, మహిళలు, చిన్నపిల్లలపై నేరాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, గస్తీ ముమ్మరం, అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్ట, సాంకేతిక పరిజ్ఞాన అవగాహన, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రాధాన్యత ఇవ్వాలని సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు వెంట కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, పామూరు ఎస్సై కిషోర్, సిబ్బంది ఉన్నారు.

## గర్భిణీలు పోషకాహారాన్ని తీసుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని తక్కెళ్ళపాడు సచివాలయం నందు 8వ రాష్ట్రీయ పోషణ మాసం-2025, ప్రధానమంత్రి స్వస్థనారి- స్వశక్తి పరివార్ వేడుకలను ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వి.ఎస్.పార్వతి, డాక్టర్ ఏ.సృజన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మనకు దొరికే తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, పాలు,గుడ్లువంటి సమతుల ఆహారాన్ని తీసుకోవడం వల్ల పోషకాహార లోపాన్ని నివారించవచ్చునన్నారు. సూపర్ వైజర్ పార్వతి మాట్లాడుతూ 0-3 సంవత్సరాల పిల్లలలో ప్రేరణ యొక్క ప్రాముఖ్యతను, పిల్లలలో వయసుల వారీగా అభివృద్ధి మైలు రాళ్లను గురించి తల్లిదండ్రులకు అవగాహన చేసిరి. ప్రీ స్కూల్ పిల్లలందరినీ అంగనవాడి కేంద్రానికిపంపించి పూర్వ ప్రాథమిక విద్యను పొందాలని అన్నారు. వైద్య సిబ్బంది రక్త పరీక్షలు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పిచ్చాల శ్రీనివాసరెడ్డి సతీమణి సులోచన, వి.కిషోర్, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పి.శైలజ, రమణమ్మ, కళ్యాణి, సహాయకురాలు ధనలక్ష్మి, గ్రామంలోని తల్లిదండ్రులు, పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.

## వద్దిమడుగులో మొక్కలు నాటిన బిజెపి నాయకులు



కొనకనమిట్ల, మేజర్ న్యూస్: ప్రధాన మంత్రి నరేంద్ర మోడి జన్మదినం పురస్కరించుకొని బిజెపిరాష్ట్ర అధ్యక్షులు పీవీ మాధవ్ ఆదేశాల మేరకు, బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస్ సూచనల మేరకు, బిజెపి మండల అధ్యక్షులు మన్నం సురేష్ బాబు ఆధ్వర్యంలో వద్దిమడుగు లో, స్వస్తి నారి, స్వశక్తి పరివార్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. అందులో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షుడు మన్నం సురేష్ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల పి హెచ్ సి డాక్టర్ సురేఖ, హెల్త్ సూపర్వైజర్ ప్రతాప్ రెడ్డి, పీహెచ్ఎన్ శైలజ,అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కిలారి శ్రీనివాసులు, కల్లం సుబ్బారెడ్డి, వద్దిమడుగు, టిడిపి నాయకులు త్రిపురాంతకుడు, కాశీ రావు, సుబ్బారావు, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తొలుత మిఠాయిలు పంపిణీ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గొట్లగట్టులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు పొదిలి శ్రీనివాసులు (29) అక్కడికక్కడే మృతి చెందారు. గోట్లగట్టు తన నివాస నుంచి పొలానికి మోటార్ సైకిల్ పై శ్రీనివాసులు వెళుతుండగా కంభం వైపు వెళ్తున్న టిప్పర్ లారీ ఢీకొని కింద పడి అక్కడికక్కడే మృతిచెందారు. భార్య ఇద్దరు పిల్లలు కలిగి ఉన్నారు. సమాచారం అందుకున్న ఇన్చార్జి ఎస్ఐ పి వేమన సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆయన వెంట ముళ్ళ మొహిద్దిన్ సిబ్బంది పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

దర్శి, మేజర్‌న్యూస్: పట్నంలోని పలు వార్డులలో విద్యుత్ సరఫరా కలగా నుందని ఏఈ సచిన్ కుమార్ తెలిపారు. ఉందని మంగళవారం పుచ్చలమెట్ట 5వ లైన్‌లో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయు నిమిత్తం ఉదయం 09:00 గం నుండి సాయంత్రం 4గం.ల వరకు పుచ్చలమెట్ట 4వ లైన్, 5వ లైన్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగును. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖాకు సహకరించగలరని ఆయన కోరారు.

## కార్పొరేట్ కంపెనీల లాభాల కోసమే పని గంటలు పెంపు: సిఐటియు నిరసన

చీరాల, మేజర్‌న్యూస్: కార్పొరేట్ కంపెనీలకు లాభాలు తీసుకువచ్చేందుకే ప్రభుత్వాలు పని గంటల పెంపు విధానాన్ని అవలంబిస్తూ కార్మికుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తుందని దీనిని సిఐటియు తీవ్రంగా వ్యతిరేఖిస్తూ ప్రభుత్వాల నిర్ణయాలను ఖండిస్తుంది అని సిఐటియు చీరాల పట్టణ కన్వీనర్ ఎం వసంతరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పని గంటలను పెంచే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం చీరాలలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. చీరాల గడియార స్తంభం వద్ద జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం వసంతరావు, ఎన్ బాబురావు లు మాట్లాడుతూ 9 గంటల పని దినాన్ని 13 గంటలకు పెంచేందుకు ప్రభుత్వం శాసన మండలిలో బిల్లు ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. పని గంటల పెంపు బిల్లును ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున కార్మిక వర్గం పోరాటానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.సుధాకర్, పోయిన పోతురాజు, పి.కలిశా, జి. ఇమ్మానియేలు, ఎన్.రాజు, సిహెచ్. వీరస్వామి, బడుగు కుమారి, రతన్ రాజు, సిహెచ్.భాస్కర్, సిహెచ్. వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



పొదిలి, మేజర్‌న్యూస్: భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలలో భాగంగా సోమవారం కంబాలపాడు గ్రామ సమీపంలోని అంకాలమ్మ దేవస్థానం వద్ద బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ ఫార్మసీ కాలేజ్ విద్యార్థులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవస్థానం పరిసరాలను శుభ్రపరిచారు. చెత్తను తొలగించి, చెట్లను నాటడం ద్వారా పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చారు. అనంతరం బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి పౌరుడికి సేవా భావాన్ని నింపుతున్నారన్నారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పట్టణ బిజెపి అధ్యక్షుడు యుద్ధం మహేష్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ మోడీ కలల ప్రాజెక్ట్ అని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కో-కన్వీనర్ ఎస్‌డీ ఖాదర్బాషా, మహబూబ్ బాషా మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో దేశం శక్తివంతమైన దిశగా ముందుకు వెళుతుందన్నారు. యువత ఆయన నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, బెల్లంకొండ కళాశాల విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన దేవీ నవరాత్రులు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని ప్రధాన దేవాలయాలలో సోమవారం నుండి దేవి శరన్ నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి సంతమాగులూరు పరుశువేదేశ్వర స్వామి ఆలయంలో వెల్లల చెరువు కొప్పరం ఏల్చూరు కుందుర్రుభ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో కాళీమాత ఆలయాలలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు

## బాపట్ల చేరుకున్న గురూజీ రాధా మనోహర్‌దాస్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్లలో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమానికి సోమవారం గురూజీ రాధా మనోహర్ దాస్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తన సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా గురూజీని కలిశారు. దేశ సేవలో సైనికుల సేవలను గురించి రాధ మనోహర్ దాస్ గురూజీ కొనియాడారు. దేశ భద్రతల కీలకంగా నిలిచే సైనికుని, వారి కుటుంబాలను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు.


## పంచాయతీ క్రాప్ మిత్రలకు జాకెట్స్ పంపిణీ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామ పంచాయతీ సంబంధించి పంచాయతీ క్లాప్ మిత్రలకు జాకెట్స్ షో పంపిణీ కార్యక్రమం ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి కిషోర్ ఆధ్వర్యంలో చేపట్టారు. పంచాయతీ సిబ్బంది యూనిఫామ్ తప్పనిసరిగా ధరించి చెత్త బండిని వీధిలోకి తీసుకుని వెళ్లాలన్నారు. తడి చెత్త పొడి చెత్తలను వేరే వేరేగా డబ్బాలో వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ మేనేజ్మెంట్ చంటి పాల్గొన్నారు.

## ఎస్టీలకు ఇల్లు మంజూరు చేయాలని ఆర్డీవోకు వినతి

చీరాల, మేజర్‌న్యూస్: ఏఐబిఎస్పి ఆధ్వర్యంలో గాంధీ నగర్‌లోని యానాదులకు ఇళ్ల స్థలాలు ఇవ్వవలసినదిగా చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడికి వినతి పత్రం అందజేశారు. దశాబ్దాల కాలంగా చీరాలని నియోజక వర్గంలో యానాదుల కుటుంబాల ప్రజలు ఇల్లు లేక కాలువ గట్లు, ఊరు చివర ప్రాంతాలలో నివాసముంటున్నారని అన్నారు. అయితే అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన వీరి సమస్య కొలిక్కి రావడంలేదని చెప్పారు. కార్యక్రమంలో ఏఐ బిఎస్‌పి బాపట్ల జిల్లా అధ్యక్షులు మార్కు చీరాల నియోజకవర్గ అధ్యక్షులు గొర్రెపార్టీ రవి కుమార్, జిల్లా ఇంచార్జి ఎస్.భగత్, చీరాల అభివృద్ధి సాధన సమితి నాయకులు శీలం రవి, ఊటుకూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## బీసీ ఉద్యోగులు కలసికట్టుగా ముందుకు వెళ్లాలి




దర్శి, మేజర్‌న్యూస్: బీసీ ఉద్యోగులందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని వక్తలు కోరారు. బాలికల ఉన్నత పాఠశాల దర్శి నందు బీసీ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం కేజీబీవీ కీర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా యం.ఈ.ఓ రమాదేవి ఖాదర్ మస్తాన్ హెచ్‌యం మండల స్థాయిలో వివిధ విభాగాల ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ జ్యోతిరావ్ పూలే, బీపీ మండల, అంబేద్కర్, పెరియార్ నాయకర్, ఛత్రపతి సాహుమహరాజ్ భారత దేశ ప్రజల కోసం ఎంతో త్యాగం చేశారని వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళవలసిన బాధ్యత మనందరిపై ఉందని బీసీ ఉద్యోగుల కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని ఒకరికి ఒకరు సహకరించుకోవాలని తెలియజేశారు. ఇటీవల జిల్లా ఉత్తమ విద్యాశాఖాధికారిగా ఎన్నికైన బి.రమాదేవిని ఘనంగా సన్మానించడం జరిగింది. తదుపరి దర్శి మండల బీసీ ఉద్యోగుల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా గురుబ్రహ్మం, అధ్యక్షులుగా కేజీబీవీ కీర్తి, ప్రధాన కార్యదర్శిగా సురేష్ బాబు, సహాధ్యక్షులుగా బాలసుబ్రమణ్యం, పి.నజీర్, జి.వేణు, ఏ.భ్రమరాంబ దేవి, కోశాధికారిగా గోపవరపు ప్రసాద రావు అధికార ప్రతినిధులుగా బి.వెంకటరావు, అంజయ్య, గౌరవ సలహాదారులుగా ఖాదర్ మస్తాన్, గురుప్రసాద్, టి.రాజశేఖర్, వరకాల వెంకటేశ్వర్లు, పి.రంగారావు, కబీర్ కార్యదర్శులుగా ఎం.శ్రీను, పి.ఖాసిం, ఏడుకొండలు, టి.వెంకటరావు, కేవీ నారాయణ, పి.రాంబాబు, బాజీవలి, బి.శ్రీను, ఎం.సుబ్బారావు, కోటేశ్వరరావు, నారాయణ, రాజు, శ్రీనివాసులు గోపి, మహేష్, సాయి తదితరులను ఎన్నుకోవడం జరిగింది. మరల అక్టోబర్ నెలలో మరో సమావేశం నిర్వహిస్తామని అధ్యక్షులు కీర్తి తెలియజేశారు.

## రెవెన్యూ శాఖలో పదోన్నతులను రెగ్యులర్ చేయాలి

### - జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి, సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. రెవెన్యూ శాఖలో విఆర్వో నుండి సీనియర్ అసిస్టెంట్‌లుగా 2022లో ప్రమోషన్ పొందినవారికి రెగ్యులర్ చేయాలని వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. జిల్లారెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న నలుగురు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ చేయాలని, అందుకు సంబంధించిన అంశాలను వివరించారు. సంఘం నేతల విజ్ఞాపనకు సానుకూలంగా స్పందించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో చిన్నపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి, కార్యదర్శి వరకుమార్, ఎర్రగొండపాలెం తాలూకా అధ్యక్షులు జానీ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెంచు రామయ్య కుమార్తె ఓనీల ఫంక్షన్



పామూరు, మేజర్ న్యూస్: పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మేకల చెంచు రామయ్య, తిరుపతమ్మ దంపతుల కుమార్తె నిశ్చిత ఓనీల ఫంక్షన్ సోమవారం ఘనంగా జరిగింది. గ్రామస్తులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై ఆశీర్వచనాలు అందించారు. ఆతిథ్యాన్ని ఆస్వాదిస్తూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. ఈ ఫంక్షన్‌లో పామూరు సూర్య రిపోర్టర్ ఉప్పుగుండ్ల రమేష్, ఉప్పుగుండ్ల ధనలక్ష్మి, కొండా రత్తయ్య, అడుసుమల్లి వెంకటేశ్వర్లు, కొండా నాగమణి, కొండా పద్మ, విజయం మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ థెరిసా చర్చిలో నవదిన వేడుకలు ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని పాత మార్కెట్ సెంటర్ వద్ద గల సెయింట్ థెరిసా చర్చి నందు సెయింట్ థెరిసా నవదిన వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం రెవరెండ్ ఫాదర్ గోన్ పీటర్ ముఖ్య గురువుగా పాల్గొని 'దొంగిలింపక యుందువు గాక' అనే అంశంపై మాట్లాడుతూ భక్తులు సమాజంలో ప్రవర్తించవలసిన ప్రవర్తన గురించి దొంగిలింపక యుందు గాక గురించి వివరించి కతోలిక క్రైస్తవులు సమాజంలో జీవించే జీవన విధానం వలన పదిమంది చూసి పరివర్తన చెంది క్రీస్తు పట్ల ప్రేమ కరుణ భయభక్తులతో ఉండేటట్లు జీవించాలని తెలిపారు. అనంతరం దివ్య బల్లి పూజ సమర్పించి భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ డిఎస్ పాల్, అసిస్టెంట్ ఫాదర్ హృదయ రాజు, ఈరోజు కొనియాడ పడుతున్న నీలం పాలెం, అరంపాలెం సంఘ పెద్దలు గడ్డం మాణిక్యమ్మ, మరియు గురువులు, కన్యకా స్త్రీలు, సంఘ పెద్దలు యువతీ యువకులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పునీత్ చిన్నతరేసమ్మని కొనియాడారు.

## టిడిపి సీనియర్ నాయకులు గోగినేని ఆంజనేయులు మృతి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షులు గోగినేని ఆంజనేయులు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు ఆంజనేయులు సొసైటీ అధ్యక్షులుగా పనిచేసి రైతులకు సకాలంలో రుణాలు అందచేయడంతో పాటు సొసైటి అభివృద్ధికి కృషిచేసారు టిడిపి గ్రామఅధ్యక్షులుగాను, మండల ప్రధానకార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసి పార్టీఅభివృద్ధికి కృషి చేశారు. నివాళులర్పించిన వారిలో మాజీ శాసనసభ్యులు ఈదర హరిబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ షేక్ ఖాజావలి, గుమ్మడి సాయిబాబా, మారెళ్ల బంగారుబాబు, మారెళ్ల వెంకటశేషయ్య, కాకర్ల లక్ష్మీ వరప్రసాదు, టి.శ్రీకాంత్, జి. బసవపున్నయ్య, టిడిపి వివిధ గ్రామాల, మండల నాయకులు తదితరులు ఉన్నారు. అదే విధంగా గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కాట్రగడ్డ చంద్రబాబు, తెలగతోటి జాన్సన్, కనగాల శ్రీనివాసరావు,సెల్వం తదితరులు అంతిమ యాత్రలో పాల్గొని పాడి మోసారు.

## నేటి నుంచి అమ్మవారిపై పొన్నూరు శ్రీనివాసులు ఉపన్యాస యజ్ఞం ప్రారంభం



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా నేటి నుంచి ఈనెల 29వ తేదీ వరకు ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు పలు దేవాలయాలలో నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి తెలిపారు. 23వ తేదీ ఒంగోలు కేశవస్వామి పేటలోని లలితాశ్రమంలో 'అపరాజిత సూక్త ఆనందలహరి' పై, 24వ తేదీ సంతపేట సాయిబాబా మందిరంలో 'నవదుర్గ వైభవం' పై, 25వ తేదీ శ్రీశైలం పుణ్యక్షేత్రంలోని 'దేవి శరన్నవరాత్రి వైభవం' పై, 26వ తేదీ ఒంగోలు మంగమూరు రోడ్‌లోని అచలానందాశ్రమంలో 'కంచి కామాక్షి వైభవం' పై, అలానే కేశవస్వామిపేటలోని శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి వారి దేవస్థానంలో 27,28,29 తేదీలలో 'అష్టాదశ శక్తి పీఠములు', 'అపరాధిత స్తోత్ర మహిమ', 'శ్యామల వైభవం' పై ప్రసంగిస్తారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉపన్యాస యజ్ఞాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## మెగా ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

పిట్లలవానిపాలెం, మేజర్‌న్యూస్: నేడు నిర్వహించనున్న మెగా ఉచిత వైద్య శిబిరం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.సునీల్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నేడు నిర్వహించనున్న ప్రధానమంత్రి స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ ఉచిత మెగా వైద్య శిబిరం మండలంలోని మహిళలు పాల్గొని వైద్య సేవలు పొందాలని వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ బి.సునీల్ కుమార్ తెలియజేశారు.

## కామాక్షిదేవికి బాలాత్రిపురసుందరీదేవి అలంకరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విజయదశమి పండుగను పురస్కరించుకుని సిఎస్.పురం శివాలయంలో జరుగుతున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మొదటిరోజు సోమవారం కామాక్షి అమ్మవారిని బాలాత్రిపుర సుందరీదేవిగా అలంకరణ చేసి పూజలను అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూల విరాట్టును పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూజాకార్యక్రమంలో పట్టణంలోని అధికసంఖ్యలో భక్తులు పాల్గొని బాలాత్రిపుర సుందరీదేవిగా అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## స్వర్గీయ మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు వర్ధంతి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్:స్వర్గీయ మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు 18వ వర్ధంతి వేడుకలు మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు ఆధ్వర్యంలో చేపట్టారు. కామేపల్లి గ్రామంలో ఉన్న దామచర్ల ఆంజనేయులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ అప్పట్లో స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు రాష్ట్ర గిడ్డంగుల శాఖ మంత్రిగా పనిచేస్తూ కొండెపి నియోజకవర్గం అభివృద్ధి చెందిన వ్యక్తి దామచర్ల ఆంజనేయుని మరోసారి గుర్తు చేశారు ఈ వేడుకల్లో కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు, జరుగుమల్లి గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు డి.సుబ్బారెడ్డి, ఎన్.సోమయ్య,వీ.శివాజీ, సిహెచ్.బ్రహ్మేంద్ర పాల్గొన్నారు.

## గుర్రం జాషువా 130వ జయంతి సభ పోస్టర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 29 తేదీన విశ్వ నరుడు గుర్రం జాషువా జయంతి సభను మాదిగ జన సేవా సమితి ఆధ్వర్యంలో జరనుంది. ఈ సభకు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతకింది ఖాసిం, ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ చైర్మన్ డి. రాములు, ఏపి టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ, ప్రముఖ రచయిత, ప్రయోక్త ఆనందరావు మాస్టారు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఏపి టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ, ప్రముఖ రచయిత ఆనంద రావు మాస్టారు, మాదిగ జన సేవా సమితి కో-ఆర్డినేటర్ గద్దల వెంకటేశ్వర్లు, కమిటీ నాయకులు చావల బాల కోటయ్య, కవి కత్తి కళ్యాణ్, మున్నగు నాయకులు ఆవిష్కరించారు. నేటి తరానికి గుర్రం జాషువా జీవితం గురించి తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జన సేవా సమితి నాయకులు అమ్మయ్య మాస్టారు, అంగలకుర్తి ప్రసాద్, గద్దల నాగేశ్వర్ రావు, పందిటి వీరా స్వామి, పాలపర్తి జెడ్సన్, గూడవల్లి లాజర్, మనోరంజన్‌తో పాటు హోటల్ సరోవర్ యజమాని కోటి రెడ్డి, బంకా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నిమ్జ్ భూముల్లో పరిశ్రమలు పెట్టాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు



పామూరు, మేజర్ న్యూస్ : నిమ్జ్ భూముల్లో పరిశ్రమలు పెట్టాలి లేదా సాగుకు యోగ్యంగా మార్చి పేదలకు పంపిణీ చేయాలి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం నిమ్జ్ ప్రాంతంలోని లింగన్నపల్లి, బోడవాడ, అయ్యన్నకోట గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం బృందం పర్యటించింది. 2015లో ఆ ప్రాంతంలో 12,033.92 ఎకరాల భూమి పారిశ్రామిక ఉత్పత్తుల కేంద్రం కోసం ఏపీఐఐసీకి అప్పగించగా పదేళ్లు గడిచినా పరిశ్రమలు రాలేదన్నారు. 1839.09 ఎకరాల ప్రభుత్వ భూమిలో రోడ్లు, విద్యుత్తు ఏర్పాటు చేసి ప్లాట్లు డెవలప్ చేసినా పరిశ్రమలు రాలేదని, ప్లాట్ల చుట్టూ గుట్టలు పెరిగి అడవి మాదిరిగా మారినట్టు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిస్పందించకపోవడం నేటి కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో పరిశ్రమలు రాకపోవడం అసహ్యకరమని ఆయన అన్నారు. ప్రకాశం జిల్లా అభివృద్ధికి పరిశ్రమలు సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, రోడ్డు, రవాణా అవసరమని, పాలకులు శ్రద్ధ చూపలేదని విమర్శించారు. నిమ్జ్ భూముల్లో గతంలో సాగు చేసుకునేవారు, పశువులు గొర్రెలు, మేకలు మేపుకునేవారని, భూములను సాగుకు మార్చి అర్హులైన పేదలకు పంపిణీ చేస్తే కనీసం ఆ కుటుంబాల అభివృద్ధి సాధ్యమని చెప్పారు.ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేయకపోతే భూములను పేదలకు పంపిణీ చేయాలని కోరుతూ సెప్టెంబర్ 24న విజయవాడ మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బృందంలో జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కొమ్మాలపాటి మాల్యాద్రి, అధ్యక్షులు యాట వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.